
# రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు ముస్తాబు

కొత్తగూడెం, మే 31 - ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కలెక్టరేట్ భవన సముదాయం విద్యుత్ దీపాలంకరణలో కాంతులీనుతోంది. ప్రత్యేకంగా సిరీస్ బల్బులతో ప్రత్యేకంగా అలంకరించారు. విద్యుత్ దీపాలంకరణలో కలెక్టరేట్ భవన సముదాయం చూడముచ్చటగా ఉంది.




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 01, జూన్ 2023 16 పేజీలు




8 లో..

## కాంటాలు సరే..మరి లోడ్

# సంగతేంటి?

**చింతకాని, ప్రభాతవార్త :** దేవుడు కరుణించినా పూజారి కరుణించలేదనే సామెతకు తీసిపోదు నేడు రైతన్నల పరిస్థితి. వ్యవసాయం చేసి పంట పండించడం ఒక ఎత్తు అయితే అది అమ్ముకోవడం రైతులకు కత్తి మీద సాములా మారింది. అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం రైతుకు కొంత ఉపశమనమే అయినా చివరకు మొక్కజొన్న రైతుకు వ్యథే మిగులుతుందనడంలో సందేహం లేదు.

- రోజులు గడుస్తున్నా కదలని మొక్కజొన్న లోళ్లు
- నిద్రావస్థలో వ్యవసాయ శాఖ
- కల్లాల్లోనే మగ్గుతున్న మొక్కజొన్న బస్తాలు
- లారీలు అందుబాటులో లేవని చేతులెత్తేసిన పరపతి సంఘాలు
- రైతే లారీ తెచ్చుకోవాలంటూ హుకుం..



# దశాబ్ది సంబురాలు అంబరాన్నంటాలి

- దశాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలి
- ఇలాంటి అవకాశం అందరికి రాదు
- కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సంబురాలు అంబరాన్ని తాకేలా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదిఏళ్లుగా సాధించిన విజయాలను ఇంటింటికి తీసుకెళ్లాల

2లో..

# ఖబడ్దార్... పొంగులేటి, కోరం..

- వచ్చే ఎన్నికల్లో మీకు రాజకీయ సమాధి తప్పదు
- బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్, రాంబాబు
- జెడ్పీకార్యాలయం ఎదుట దిష్టిబొమ్మ దగ్ధం

16లో..





2లో..

## దశాబ్ది ఉత్సవాలు నిర్వహణలో రైతు దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

- లోతువాగు రైతువేదికను సందర్శించిన కలెక్టర్ అనుదీప్






## దశాబ్ది సంబురాలు అంబరాన్ని అంటాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

రూపొందించిన ప్రణాళికను ఆయన నివేదించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది ఏళ్ల పూర్తి చేసుకుని ఏట అడుగిడుగుతున్న సంబందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం విధితమేనని, ఈ క్రమంలోనే దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్‌లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. జూన్ 2వ తేదీన రననుండి జరుగనున్న ఉత్సవాల్లో ౖపతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని సూచించారు. ఇలాంటి అవకాశం మనకు దక్కడం గర్వకారణమన్నారు. ఇలాంటి అవకాశం మళ్ళీ మనకు రావాలి అంటే మరో 10 ఏళ్ల ఎదురు చూడాలని, అప్పటి పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియదన్నారు. మనకు వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తొమ్మిదేళ్లుగా జరిగిన ౖపగతి కొండంత అని కానీ మనం చెప్పుకునేది గోరంత అని ఆయన చెప్పారు. మీ డివిజన్‌ల పరిధిలో జరిగే ప్రతి కార్యక్రమంలో వెయ్యి మందికిపైగా హాజరుకావాలని, ప్రతి కార్యక్రమంలో నాన్‌వెజ్‌తో భోజనాలు తప్పక ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన అనేక అభివృద్ధి పనుల నాడు-నేడు పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, అదనపు మున్సిపల్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు, అధికారులు ఉన్నారు.



## దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**రాయపర్తి, మే 31, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి అన్నారు.బుధవారం రాయపర్తి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా మండల స్థాయి సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాధ్యమనుకున్న రాష్ట్రాన్ని సాధించి సుసాధ్యం చేసిన సీఎం కేసీఆర్,రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సావాలను ఓ పండుగలా నిర్వహించాలని అన్నారు.రాష్ట్రావతరణ జరిగి 10 ఏండ్లు పూర్తాయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇచ్చిన నియమనిబంధనలు,శాఖల వారీగా పండుగ వాతావరణంలో రోజుకో కార్యక్రమం చొప్పున మొత్తం 21 రోజు పాటు తెలంగాణ సాధించిన విజయాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రతీ రోజు ఒక రంగానికి ప్రాధాన్యం కల్పించాలని ప్రజలకు తెలిపేలా నిర్వహించాలని అధికారులతో ఇతర అధికారులను ఇంచార్జిలుగా నియమించడం జరిగింది అన్నారు.రాష్ట్రావతరణ దశాబ్ధి ఉత్సవాలు పల్లెపల్లెనా జరగాలని,ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ఖరారు చేసిన 23 రోజుల పాటు ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి పీఏసీఎస్ చైర్మన్ కుందూరెఉ రామచంద్రా రెడ్డి, తాహసీల్ధార్ కుసు సత్యనారాయణ, ఎంపీడీఓ జి కిషన్, ఎస్ఐ బండారి రాజు, ఎంపీఓ తుల రామ్మోహన్ , ఏఒ వీరభద్రం, ఎంఈఓ నోముల రంగయ్య, సర్పంచ్‌లు గారే నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి హరీష్‌రావుకు ఘన స్వాగతం

**ప్రభాతవార్త- హన్మకొండ:**

వరంగల్ హన్మకొండ జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, భూమి పూజ, మీటింగ్ తదితర కార్యక్రమాల్లో మంత్రి ఎర్రబెల్లితో కలిసి పాల్గొనేందుకు జిల్లాకు చేరుకున్న ఆర్థిక వైద్య ఆరోగ్య మంత్రి హరీష్‌రావుకు స్వాగతం పలికిన ప్రభుత్వ చీఫ్‌విప్ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే అరూరి రమేష్, మేయర్ గుండు సుధారాణి, పలువురు బీఆర్ఎస్ నాయకులు, అనంతరం మంత్రి హరీష్‌రావు ఖమ్మం రోడ్డులోని ఫాదర్ కొలాంబో మెడికల్ సైన్సెస్ కళాశాలను ప్రారంభించి వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న హెల్త్ సిటి పనులను పర్యవేక్షించారు.

## అన్నదాతలను ఆగం జేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**రాయపర్తి, మే 31, ప్రభాతవార్త**

పండిన పంటను కొరుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని మధ్యదళారులకు అమ్మవద్దని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని ఏ మిల్లర్లు కొనకుండా వెనక్కి పంపించడంలో అన్నదాతలు ఆగమవుతున్నారని టిపిసిసి సభ్యులు లకవాత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తిరుమలాయపల్లి రైతులు కేతిరెడ్డి కృష్ణారెడ్డి, కొంక శ్రీనివాస్ వశపాక మల్లయ్య లతో మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రానికి సన్న వడ్లు కేఎస్ఎం 1638 రకం కాంటా పెట్టినారని కొనుగోలు కేంద్రం వారు వడ్లను 42.200కేజీలు కాంట పెట్టినారు.అట్టి ధాన్యాన్ని లారీలో లోడ్ చేసుకొని మిల్లర్ వద్దకు తీసుకెళ్లారు. మీ వడ్లను మిల్లర్లు తీసుకోవడానికి ముందుకు రావడంలేదని ఐకేపి4 వారు చెప్పగా అనగా మేము తరుగు కోసం కటింగ్ కూడా చేసుకోమని ఒప్పుకున్నాము. తరుగు కటింగ్ మొదట 43.00 కేజీలు అంటే ఒకే అన్నాము, తెల్లవారి యాజమాన్యం వారు తీసుకొమ్మంటే 44.00 కేజీలకు సైతం ఒప్పుకున్నాము. అయినా తిర్మాలాయపల్లి ఐకేపి వారు ఏమిల్లు వారు తీసుకోవడం లేదని లారీని తిరిగి పంపించారు. లారీ రిటర్న్ ఖర్చు దిగుమతి ఖర్చు మమే భరించుకున్నామన్నారు. గతంలో తిర్మలాయపల్లి గ్రామంలో ప్రైవేటు వారికి వడ్లు కాంటా పెట్టి రైతులపై చర్యలు తీసుకున్నారు.



ఐకేపికి మాత్రమే వడ్లు కాంతా పెట్టాలని ప్రైవేటు దళారికి ధాన్యం అమ్మవద్దని స్టేషన్‌లో పిర్యాదు కూడా చేశారు. మేము వడ్లను మధ్య దళారికి అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొస్తే మా లారిని రిటర్న్ పంపించారు. ముందుగా ఐకేపి సెంటర్ నుండి ఫస్ట్ లారి తడిసి మొలకలతో నిండిన లారీ కాంతా అయిందని ఆ లారీ కూడా కటింగ్ చేసే అప్రూవ్ అయిందని కానీ మా లారీ ధాన్యం నాణ్యంగా ఉన్న అప్రూవల్ చేయించలేదని వారు వాపోయారు. మా ధాన్యమున్న లారీ రిటర్న్ వచ్చిన విషయం డీఎంకే, పీడీకి తెలియదు. ఐకేపి సెంటర్ వారు లారీ అప్రూవల్ కాకపోతే వారిపై అధికారులకు తెలియజేయాలి కాని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యం తీసుకొని విషయాన్ని ఎవరికి చెప్పలేదు. మా ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని రైతులు విన్నవించారు. రైతుల వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్, నాయకులు, జినుగు రత్నాకర్‌రెడ్డి, కుమారస్వామి, మందపురి మహేందర్, గుగులోతు యాకుబ్, వెంకన్న పాల్గొన్నారు.

## నిజాయితీ..నిబద్ధత..అంకితభావం ఉద్యోగి పనితనానికి గీటురాయి



**ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :**

నిజాయితీ..నిబద్ధత..అంకితభావం ఉద్యోగి పనితనానికి గీటురాయి అని కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులు పదవి విరమణ సందర్భంగా విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన పదవీ విరమణ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రస్తుత ఉద్యోగులు వారి లక్షణాలను పొనికి పుచ్చుకోవాలని అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర అభినందనీయమని అన్నారు. ఈసందర్భంగా తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు ఆచార్య జె.మధుకర్, రికార్డు కీపర్ కె.యాకయ్య, మాలి టి అయిలయ్య, కామాటిలు కె.సమ్మయ్య, మజీద్ ఉన్నీస్ బేగం ఉన్నారు. అనంతరం ఉద్యోగులను ఘనంగా శాలువా, జ్ఞాపిక, బోకేతో సన్మానిచారు. కార్యక్రమంలో ఫైనాన్స్ ఆపీసర్ తోట రాజయ్య, నవీన్, రాజేశ్వర్‌తోపాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజాస ంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

## కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజ్ చేయాలని మంత్రి హరీష్‌రావుకు వినతి

**ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలోని 12విశ్వ విద్యాలయాలల పని చేస్తున్న 1335 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పి బుధవారం ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావును హన్మ కొండలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అంద చేయడం జరిగిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ టి.నాగయ్య, లక్ష్మారెడ్డి, ఓ.రవీందర్, మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు అధ్యాపకుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆవిర్భావం

**ఎడ్యుకేషన్ కేయూ, మే31 ప్రభాతవార్త :**

కేయూ వేదికగా తెలంగాణలో వివిధ యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులరైజేషన్ కోసం పనిచేయడానికి వివిధ యూనివర్శిటీలు వివిధ సంఘాలు సంయుక్తంగా స్టేట్ జేఏసీ చైర్మన్‌గా డాక్టర్ ఎ.పరుశరాం (ఉస్మానియా), డాక్టర్ కరుణాకర్‌రావు (కేయూ), కోచైర్మన్‌గా డాక్టర్ వేల్పుల కుమారస్వామి (ఓయూ) వివిధ యూనివర్శిటీల నుంచి దాదాపు 25మంది ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం కాకతీయ యూనివర్శిటీలోజరిగిన ఛలో కాకతీయ యూనివర్శిటీ రాష్ట్ర సదస్సు సందర్భంగా పలు యూనివర్శిటీలకు చెందిన వివిధ ప్రతినిధులు తమ ఆలోచనలను పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ ఏర్పాటు చేసుకుని



తీర్మాణాలు కూడా చేయడం జరిగింది. రాష్ట్రంలో అన్ని యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధికారులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, వరంగల్‌లో సీఎం ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, వివిధ యూనివర్శిటీలకు బ్లాక్ గ్రాంట్‌లను పెంచాలని, ప్రతీ సంవత్సరం యూనివర్శిటీలో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఈసందర్భంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ మామిడి లింగయ్య, డాక్టర్ అరూరి సూర్యం, డాక్టర్ మాదాసి కనకయ్య, డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ దత్తహరి, డాక్టర్ చింత శ్యాం, డాక్టర్ యశ్వంత్‌రావు, డాక్టర్ పి.వెంకటేష్, డాక్టర్ సురేష్‌నాయక్, ఆనంద్, రాజేశ్వరి, డాక్టర్ సాదు రాజేష్, కొత్తవినీత పాండే, డాక్టర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ వద్దిరాజు



బోనకల్ ప్రభాతవార్త:
మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నూతనంగా పునర్నిర్మాణం చేసిన శ్రీ మలినాథ మహా నాగ శివాలయాన్ని బుధవారం గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ అధినేత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సందర్శించారు. పూర్ణకుంభంతో వేదపండితులు సన్నాయిమేళంతో ఆలయంలోకి ఆహ్వానించి, శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం ఇచ్చిన దాతను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాయత్రి రవి మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణంలో తన వంతు సహాయం చేయడం అదృష్టం అన్నారు. ఎంతో పుణ్యం చేసుకుంటేనే ఇటువంటి అవకాశం దక్కుతుంది అన్నారు. తమ వంతుగా సహాయం చేసే గుణం ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలన్నారు. గతంలోనే గాయత్రి రవి ఆలయ పునర్నిర్మాణానికి సుమారుగా 1200 సిమెంట్ కట్టలు విరాళంగా అందించారు. మరల ఆలయ సందర్శనలో భాగంగా గ్రామానికి విచ్చేసిన రవిచంద్ర మరో 3 లక్షలు ఆలయ మండపంలో గ్రానైట్ రాయి ఏర్పాటుకు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని బుధవారం రూ.3లక్షల శివాలయ కమిటీకి అందజేశారు. చొప్ప కట్ల పాలెం గ్రామంతో ఎటువంటి సంబంధం లేకపోయినా ఇంత భారీగా విరాళం ఇచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రను గ్రామస్తులు పొగడ్తలతో ముంచెత్తారు. ఎంపీ రవిచంద్ర గుడికి సహాయం చేసేందుకు ప్రోత్సహించిన బోయిన శేఖర్‌బాబు కృతజ్ఞతలు మరువలేమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, ఉపసర్పంచ్ బోయినపల్లి వెంకటేశ్వర్లు, బోయిన శేఖర్ బాబు, బొగ్గవరపు సోమయ్య, తాళ్ళూరి రామారావు, బొగ్గవరపు రామచంద్రయ్య, మెట్టల లక్ష్మాద్రి, షేక్ మస్తాన్, మేక వేలాద్రి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సంపసాల రామారావు, బాలు బోసు, శీలం వెంకటేశ్వర్లు, సాతెల్లి ఈశ్వరచారి, లింగాచారి, మండెపూడి మోహన్‌రావు, దారెల్లి రాకేష్, బోయినపల్లి కొండలరావు, పోలబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడీ బల్బులు పంపిణీ



బోనకల్ ప్రభాతవార్త:
మీసేవ కలకొట వారి ఆధ్వర్యంలో బుధవారం బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మర్రి తిరుపతిరావు ప్రభుత్వ సబ్సిడీపై ఎల్ఈడీ బల్బులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామీణ విద్యుత్ వినియోగదారులకు గొప్ప అవకాశము అని, గత 3 నెలల్లో ఏదైన ఒక కరెంట్ బిల్లును చూపించి మెరుగైన, మన్నికైన 5 సరికొత్త 12, 7 వాట్‌ల ఎల్ఈడీ బల్బులను 3 సంవత్సరాల వారంటీతో పొందండి. ఒక్కో బల్బు కేవలం రూ.25 మాత్రమే, మీ పాత 60 వాట్, లేదా 100వాట్‌ల ఎర్ర బల్బులు ఇచ్చినచో ఒక్కొక్క బల్బ్ రూ.15 మాత్రమే, ఒక్క మీటరుకు 5 బల్బులు మాత్రమే ఇవ్వబడునని, ఉదయం 7 గంటల నుండి అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుండి ఈ ఎల్ఈడీ బల్బులను పొందవచ్చిని కావున గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలి

కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి, ఊట్కూరు పంచాయితీలలో ఎటువంటి ఇండ్ల స్థలం లేని నిరుపేదలు ఇండ్ల స్థలం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కోట రవికుమార్ బుధవారం కోరారు. 2రోజుల వ్యవధిలోనే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ మేరకు ఆయా పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు.

## ఎంఎల్ఏకు ధన్యవాదాలు తెలిపిన గౌస్‌పాషా

కారేపల్లి, ప్రభాతవార్త, మే 31
సింగరేణి మండలం గుట్టకింద గుంపు పంచాయతీ పరిధిలోగల గాజులతండాకు ముస్లింల కబరిస్తాన్ ప్రహరీగోడకు నిధులు మంజూరీలో సహకరించిన శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్‌కు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. కబరిస్తాన్‌కు సంబందించి నిధులు మంజూరి చేయాలని పలు మార్లు ఎంఎల్ఏకు వినతిపత్రాలు అందించిన క్రమంలో ఎంఎల్ఏ చొరవతో నిధులు విడుదలైనట్లు చెప్పారు. మైనార్టీ అభివృద్ధే తమ లక్ష్యమని సమస్యల పరిష్కారం కోసమే తాను పనిచేస్తానని అన్నారు ముస్లింల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎంఎల్ఏకు తోడుగా గ్రామస్తులు సహకరించాలని కోరారు.

## ప్రజావైద్యశాలను ప్రారంభించిన ఉపసర్పంచ్, ఎంపిటిసి



కారేపల్లి, ప్రభాతవార్త, మే 31
సింగరేణి మండలం మాదారంలో బుధవారం ప్రసన్న ప్రజా వైద్యశాల గ్రామ ఉపసర్పంచ్ బాగం వెంకట అప్పారావు, ఎంపిటిసి రూపా నాగేశ్వరరావులు ప్రారంభించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా తమ వైద్యసేవలను అందించటంలో గ్రామాల్లో ఆర్ఎంపిల పాత్ర మరువలేనిదన్నారు. నగరం గ్రామానికి చెందిన ప్రసన్న గ్రామీణ ప్రాంతంలో వైద్యశాల ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో చెరుకూరి వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు, గుగ్గిం నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎంఎల్ఏ పర్యటన



కారేపల్లి, ప్రభాతవార్త, మే 31
మండలంలో బుధవారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ విస్తృతంగా పర్యటించారు. మేకలతండాలో శ్రీకాంత్ స్నేహ వివాహానికి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించి సామేలు ఇంట్లో తేనేటి విందులో పాల్గొన్నారు గేటు కారేపల్లిలో మాజీ రైతు బంధు కన్వీనర్ అనుమకొండ రమేష్ ఇంట్లో తేనేటి విందులో పాల్గొని కారేపల్లిలో సారంగపాణి సంధ్య వివాహానికి హాజరై నూతనవధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడి ప్రటిసి వాంకుడోతు జగన్, అనుమకొండ రమేష్, ఉన్నం వీరేందర్, షేక్ గౌసుద్దీన్, పాల్గొన్నారు.

## కొణిజర్ల మండలంలో పర్యటించిన మదన్‌లాల్

వైరా, మే31, ప్రభాతవార్త:
కొణిజర్ల మండలంలో బుధవారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. తనికెళ్ల గ్రామంలో కొర్లకంటి రవికుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మేకల మల్లయ్య





కూతురు ప్రధానం వేడుకలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. సాలబంజర గ్రామంలో మిడిదిడ్డి వెంకటేశ్వర్లు దంపతులను ఆశీర్వదించారు. బానోతు మురళి కూతురు అనూష వివాహ వేడుకల్లో పాల్గొన్న మదన్‌లాల్ నూతన దంపతులను ఆశీర్వదించారు. మేకలకుంటలో బానోతు లక్ష్మణ్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న మదన్‌లాల్ నూతన దంపతులు పూజ, వినోద్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కిలారు కిరణ్‌కుమార్, పాముల వెంకటేశ్వర్లు, వల్లా నర్సింహారావు, జాడల మల్లేష్, చోడే రమేష్, మీటూ జావహర్, రాము, రమేష్, రంజాన్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## గీత కార్మికుడు వీరస్వామిగౌడ్ మృతి

నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:



నేలకొండపల్లి గ్రామంకు చెందిన గీత కార్మికుడు హరి వీరస్వామిగౌడ్ (60) తాటి చెట్టు నుంచి కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు క్రింద పడిపోయి ఖమ్మంలోని హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడు వీరస్వామి గౌడ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వీరస్వామిగౌడ్ మృతి పట్ల నేలకొండపల్లి గౌడ సంఘం నాయకులు, గీత కార్మిక సంఘం నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## పెద్ద సైదారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు



చింతకాని, మే 31, ప్రభాతవార్త :
ప్రజా సమస్యలే అజెండాగా పనిచేసిన కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి మృతి సీపీఐ (ఎం) పార్టీకి తీరని లోటని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయెకులు కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సీపీఐ (ఎం) పార్టీ బృందం రామకృష్ణాపురంలోని సైదారెడ్డి నివాసానికి వెళ్ళి ఆయన మృతదేహంపై పార్టీ కండువా కిప్ప నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ.... నిత్యం ప్రజా సమస్యలే తన అజెండాగా సైదారెడ్డి పనిచేసేవాడని, సర్పంచ్‌గా తన పదవీకాలం గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేసి రామకృష్ణాపురం గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. సైదారెడ్డి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సైదారెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలడుగు భాస్కర్, మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్‌రావు, నాయకులు బందారు రమేష్, మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు, దేశబోయిన ఉపేందర్, వాకా సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– సైదారెడ్డి మృతికి పలువురి నివాళులు....
రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకులు కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి మృతదేహాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, కన్నెబోయిన కుటుంబరావు, కురుగుంట్ల రవీందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పగిడపల్లి యేసు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, మాజీ ఎంపీపీ కన్నెబోయిన విజయమ్మ తదితరులు సైదారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బాధితులను పరామర్శించిన ఎంఎల్ఏ

కారేపల్లి, ప్రభాతవార్త, మే 31



చీమలపాడు గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులు తేజావత్ బాస్కర , ఆంగోతు రవికుమార్, దేవా నవీన్‌లను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైరా ఎంఎల ఏ లావుడ్యా రాములునాయక్ అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లా ఎంపి, లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు క్షతగాత్రులకు రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని బాధితులకు ఎంఎల్ఏ ద్వారా అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వర్లు, ఎంపి వ్యక్తిగత సహాయకులు కె సత్యనారాయణ, చిత్తారు సింహాద్రియాదవ్, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, నాయకులు దేగల ఉపేందర్, యర్రబెల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో కాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన ఎం.విశ్వేశ్వరరావు అనే వ్యక్తి క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎం.విశ్వేశ్వరరావు ఐటీసీ కర్మాగారంలో సెక్యూరిటీ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్నారు. తాను గత కొంతకాలంగా టంగ్ క్యాన్సర్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న రోటరీ అధ్యక్షులు టీ.సూర్యభాస్కరరావు, కార్యదర్శి రో.డా.విజయ్‌కుమార్, రోటరీ తరుపున రూ.20వేలు ఆర్థిక సహాయిన్ని వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు టీ.ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ .. ఎం.విశ్వేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దాతలు ముందుకు వచ్చి వారికి సహాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి రోటరీ కార్యదర్శి ఎన్.సత్యనారాయణ, మరదన శ్రీనివాస్, ఛాంద్‌భాషా, మనీష్‌శర్మ, ఖాదర్‌వలీ, సెక్యూరిటీ సిబ్బంది రాఘవేంద్ర, రెనాల్డ్, తదితరులు పాల్గొన్నారు.

## సాకేతపురంలో 13వ రోజు ఉచిత మజ్జిగ పంపిణీ

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సాకేతపురి (సారపాక) నాలుగు రోడ్ల కూడలి, బస్టాండ్ సెంటర్‌లో గల గ్రామంలో తీవ్రమైన ఎండలు, వడగాల్పులు ఉన్నప్పటికి కూడా బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సుమారు 400 లీటర్ల మజ్జిగ, 1200 మంది ప్రయాణికులకు, బాటసారులకు ఉచిత చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇన్సూరెన్స్ నగేష్ 20 లీటర్ల పెరుగు, అమరవాది శేషు తన భార్య జ్ఞాపకార్థంగా 20 లీటర్ల పెరుగును ఇచ్చి సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, ఎం.వీ.సుబ్రహ్మణ్యం, వై.కామేశ్వరరావు, సేవకులు తాళ్ళూరి నాగేశ్వరరావు, రామారావు, ఎం.వీ.రవితేజ, పచ్చిపులుసు అయ్యప్ప, శేషగిరిరావు, జాదవుల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో సినీ కమేడియన్ శ్రీనివాస్‌రెడ్డి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ప్రముఖ సినీ కమేడియన్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ధ్వజపీఠానికి మొక్కుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన వేదపండితులు భద్రావల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ వితరణ గావించారు.

# 8ఏ ఫారం ద్వారా ఓటర్ల జాబితా మార్పులు చేసుకోవచ్చు

## -ఆర్డీవో మరియు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రత్న కళ్యాణి

భద్రాచలం ప్రభాతవార్త:

119 భద్రాచలం సంబంధించిన నియోజకవర్గ స్థాయిలో ఓటర్లందరూ ఒకే కుటుంబంలో ఆరు ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే సంబంధిత ఫారాలలో పొందుపరిచి మార్పు చేసుకోవచ్చని భద్రాచలం రెవెన్యూ డివిజన్ అధికారి, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రత్న కళ్యాణి అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో భద్రాచలం 119 నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలోని వివిధ అంశాలపై ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకే కుటుంబంలో ఆరు ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే సంబంధిత 8ఏ ఫారం ద్వారా మార్పులు చేసుకోవచ్చని, అలాగే



నియోజకవర్గంలోని పాత పోలింగ్ బూతుల స్థానంలో కొత్త పోలింగ్ బూతులు ఏర్పాటు కొరకు సంబంధిత రాజకీయ నాయకులు తొందరగా సలహాలు, సూచనలు ఇవ్వాలని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో బూత్ లెవెల్, ఏజెంట్స్ నియామకం చేసి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించి త్వరలో జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ రమేష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 13 కిలోల గంజాయి పట్టివేత

## -రెండు వేరు వేరు ఘటనల్లో హైదరాబాద్‌కు చెందిన నలుగురు అరెస్ట్

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ ఉత్వర్వుల మేరకు టాస్క్‌ఫోర్స్, భద్రాచలం పోలీసులు సంయుక్త దాడులలో భాగంగా మంగళవారం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయితో వస్తున్న రెండు మోటార్ సైకిళ్లను ఆపీ చెక్ చేయగా నలుగురు వ్యక్తులు 13 కిలోల గంజాయితో వస్తున్న రెండు మోటార్ సైకిళ్లను ఆపీ చెక్ చేయగా నలుగురు వ్యక్తులు 13 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. వీరు ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలో గల సీలేరు వద్ద కొనుగోలు చేసి



భద్రాచలం గుండా వెళ్తూ హైదరాబాద్‌లో గంజాయి వినియోగిదారులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా నలుగురిని పట్టుకోవడం జరిగింది. మరో ఆరుగురు కూడా ఈ అక్రమ గంజాయి తరలింపులో భాగస్వామిగా ఉన్నారు. వీరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఒక మోటార్ సైకిల్‌పై హైదరాబాద్‌కు చెందిన అభిలాష్, సతీష్ మూడు కేజీలతో పట్టుబడ్డారు. మరొక ఘటనలో మోటార్ సైకిల్‌పై హైదరాబాద్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డి, నిఖిల్ 10 కేజీలతో పట్టుబడ్డారు. పట్టుబడిన గంజాయి విలువ మొత్తం 2,60,000 వరకు ఉంటుంది. భద్రాచలంలో ప్రస్తుతం రెండు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణా నిరోధించడంలో భద్రాచలం పోలీసులు పైచేయి సాధించారు. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.

# కార్మిక వర్గ ఐక్యతను విచ్చిన్నం చేస్తున్న మతోన్మాదులు

## -సిఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి

చర్ల, ప్రభాతవార్త :

కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్న మతోన్మాదులు కేంద్ర బిజేపీ నాయకత్వంలోని మతోన్మాద పాలన, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, బజరంగ్‌దళ్ వంటి మతోన్మాద సంస్థలు కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నామని మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని సీఐటీయూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మచారి పిలుపునిచ్చారు. కుదునూరు, చర్ల కేంద్రాల్లో జరిగిన సీఐటీయూ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమస్యల నుంచి దృష్టి మళ్ళించి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా కాకుండా ఉండేందుకు కేంద్ర బిజెపీ ప్రభుత్వం మతాన్ని వాడుకుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశిస్తూ వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తే హిందూ మతాన్ని ప్రశ్నించినట్లుగా హిందూ మతానికి వ్యతిరేకంగా పోరాటం చేసినట్లుగా ఉన్మాద పూరిత సంఘాలు సంస్థలు ప్రచారం



సాగిస్తున్నాయని విమర్శించారు. హిందూ మతాన్ని గురించి హిందూ ప్రజల యొక్క భవిష్యత్తు గిరించి ఎక్కువగా మాట్లాడే బిజెపీ పాలనలోని దేశంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు హిందూ మత విశ్వాసాలు నమ్మే ప్రజలపైన కూడా ప్రభుత్వం ఆర్థిక భారాలను వేసిందని గుర్తుచేశారు. దేశ రాజధానిలో మహిళా రెజ్లర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం స్పందించాలి డిమాండ్ చేశారు. ప్రపంచంలో భారతదేశం యొక్క కీర్తిని పెంచిన మహిళ క్రీడాకారులను లైంగికంగా వేధిస్తున్న రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బిజేపీ ఎంపీ బ్రిజేష్‌ను పదవి నుండి తొలగించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. మహిళల రక్షణ గురించి గొప్పలు మాట్లాడే మోదీ ఎందుకు బిజేపీ ఎంపీపైన చర్య తీసుకోవడం లేదని సమాధానం చెప్పాలని సీఐటీయూ ప్రశ్నించింది. మహిళా క్రీడాకారులు అంతలా పోరాడుతున్న బిజేపీ ఎంపీలు స్పందించకపోవడం వారికి మహిళ పట్ల ఉన్న వివక్షతకు నిదర్శనంగా సీఐటీయూ పేర్కొంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, ఎం.విజయ, షీలా, స్వరూప, రవి, లక్ష్మీ, అనసూయ, సావిత్రి, కృష్ణవేణి, చిలక, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్, మే31, ప్రభాతవార్త

జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 1న సాయంత్రం మున్సిపాలిటి జంక్షన్‌లు, గ్రామపంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మామిడితోరణాలతో అలంకరించాలన్నారు. 2న కలెక్టరేట్‌లోని ఐడిఓసిలో వేడుకలు నిర్వహించాలని, జిల్లా, మండలస్థాయి అధికారులు సమన్వయంతో ప్రణాళికబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. 3న రైతుదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని 82రైతువేదికలను శుభ్రపరిచి తోరణాలతో అలంకరించాలన్నారు. 4న జాతీయ గీతాలాపనతో సభ ప్రారంభమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిని రైతులకు తెలుపాలన్నారు. రైతుభీమా పొందిన రైతులతో మాట్లాడించాలన్నారు. సురక్ష దినోత్సవం సందర్భంగా పోలీస్‌శాఖలో వస్తున్న మార్పులు, సంస్కరణలు ప్రజలకు సభల ద్వారా, కరపత్రాల ద్వారా వివరిస్తామని చెప్పారు. 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం నియోజకవర్గస్థాయిలో



జరుగుతుందని ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం ఉంటుందని, 7న సాగునీటి దినోత్సవం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున చేపట్టను న్నట్లు తెలిపారు. 8న ఊరురా చెరువుల పండగను నిర్వహిస్తామని, చెరువుల వద్ద బోనాలు, బతుకమ్మలు, మత్స్యకారుల వలలతో ఊరేగింపు చేపట్టి ప్రగతిని వివరిస్తామన్నారు. 9న తెలంగాణ సంక్షేమ సంబరాలు, 10న తెలంగాణ సుపరిపాలన దినోత్స వాన్ని జరుపుతామన్నారు. 11న తెలంగాన సాహిత్యదినోత్సవం ఉంటుందని కవులు పాల్గొని కవితలను వినిపించాలన్నారు. 12న తెలంగాణ రన్ భారీ ఎత్తున చేపడుతామన్నారు. 13న మహిళ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహిస్తామని, 14న వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించి వచ్చిన మార్పులను వివరిస్తామన్నారు. 15న పల్లెప్రగతిలో భాగంగా జెండాను ఎగురవేయడం జరుగుతుందన్నారు. 16న పట్టణ ప్రగతిని చేపడుతున్నట్లు తెలిపారు. 17న తెలంగాణ గిరిజన దినోత్సవం ఉంటుందని, 18న మంచి నీళ్ల పండుగ అతి వైభవంగా చేపడుతామని, 19న హరితోత్సవ కార్యక్రమం చేపట్టి మొక్కలునాటే కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతామన్నారు. 20న తెలంగాణ విద్యార్థి దినోత్సవం ఉంటుందని, 21న ఆద్యాత్మిక దినోత్సవం ఉంటుందని, 22న అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా ఊరురా జరుపుతామన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో అధికారులందరు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచిపెరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అభిలాషఅభినవ్, డేవిడ్, ఏఎస్‌పి చెన్నయ్య, జెడ్పీసీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసాగా బిఆర్ఎస్ ప్రభుత్వం



మరిపెడ, మే31, ప్రభాతవార్త

బాధితులకు భరోసాగా బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. బుధవారం మండలంలోని లచ్చతండా గ్రామంపచాయతీ పరిధిలోని సోమ్లతండాకు చెందిన గుగులోతు విజయ్ ఇటీవల ప్రమాధవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై రెండు చేతులు పొగోట్టుకున్న క్రమంలో విద్యుత్‌శాఖ నుండి మంజూరైన రూ.3.92లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టంకాట్టాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్కు, మాజి ఎంపిపి వెంకన్న, ఎస్ సి నరేష్, డిఈ మధుసూదన్, ఏడి లోక్‌నాథ్‌రెడ్డి, ఎఈ పావని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో నిధుల గోల్‌మాల్‌పై ఘర్షణ

**-సర్పంచ్‌పై దాడిచేసిన వ్యక్తి**

**-పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ**

మహబూబాబాద్ రూరల్, , ప్రభాతవార్త

ప్రభుత్వం మంజూరు చేసే నిధులను గ్రామాభివృద్ధికి సర్పంచ్ బానోత్ సుమన్ వినియోగించకుండా దుర్వినియోగం చేస్తున్నాడనే నేపంతో గత కొద్దిరోజుల క్రితం మండలంలోని కంబాలపల్లి గ్రామశివారు మొట్లతండా గ్రామపంచాయతీకి చెందిన వర్రె వెంకన్న, యాసాల్ల లింగయ్యలు సమాచార హక్కుచట్టం ద్వారా అధికారులకు ధరఖాస్తు చేశారు. ఇది ఇలా



ఉండగా సర్పంచ్ సమాచార హక్కుచట్టం కింద ధరఖాస్తు చేసుకున్న వ్యక్తులను ఫోన్‌ద్వారా గత కొద్దిరోజుల క్రితం అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం జరిగింది. దీంతో బుధవారం గ్రామసభ నిర్వహించగా అదేసమయంలో ఆ గ్రామానికి చెందిన వర్రె మహేష్ అనే వ్యక్తి గ్రామాభివృద్ధికి సంబందించిన నిధులను దుర్వినియోగం చేయడమే కాకుండా సమాచారహక్కు చట్టం కింద తెలుసుకోవాలని ధరఖాస్తు చేసుకుంటే నోటికొచ్చినట్లు మాట్లాడుతావా అంటూ సర్పంచ్‌పై దాడిచేశాడు. దీంతో గ్రామసభ రసాబసగా మారింది. ఇంతలోనే గ్రామసభకు వచ్చిన ప్రజలు ఇరువురిని అదుపుచేయడంతో ఘర్షణ సద్దుమణిగింది. అందుకు దాడిచేసిన వ్యక్తులపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు సర్పంచ్ సుమన్ తెలిపారు.

## దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

మరిపెడ, మే31, ప్రభాతవార్త

రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను పురష్కరించుకొని జూన్ 5న విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించాలని విద్యుత్‌శాఖ ఎస్ సి నరేష్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం విద్యుత్‌శాఖ కార్యాలయంలో మాట్లాడు తూ.. జూన్ 2నుండి 22వరకు ఉత్సవాలను పురస్కరించుకొని సబ్‌స్టేషన్‌లు, విద్యుత్ కార్యాలయాల్లో మామిడితోరణాలు, రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించి పండుగవాతావరణంలో జరుపుకోవాలన్నారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాకముందు విద్యుత్ ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉందో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఈ మధుసూదన్, ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి, ఏఈ పావని, జహుర్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి సెంటర్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మహబూబాబాద్, మే31, ప్రభాతవార్త

ఆరుగాలం కష్టించి రైతు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కాలయాపన చేయకుండా వెంటనే కొనుగోలుచేయాలని డిసిసి మహబూబాబాద్ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య మురళినాయక్‌లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతులు ఆహర్నిశలు కష్టపడి ఎండనకా వాననకా సంవత్సరం మొత్తం కష్టపడి పండించిన పంటను కొనడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావట్లేదని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు ఐకెపి సెంటర్‌లో పోసిన ధాన్యం నెలలు గడిచినా కాంటాలు పెట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక పక్క ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెబుతూ మరోపక్క నెలలు గడిచినా కొనెనాదుడే కరువయ్యాడని ఎద్దేవా చేశారు. రైతు కన్నీరు కారిస్తే రాష్ట్రానికి మంచిదికాదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి రైతు వెన్నుముక అంటూ మరోపక్క నేటి పాలకులు రైతుల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఈ నిరంకుశ పాలనకు ప్రజలు తగిన గుణపాటం చెబుతారని హెచ్చరించారు.



అదేవిధంగా జూన్ 2నుండి రాష్ట్రంలో జరిగే అవతరణ ఉత్సవాల్లో అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతిగ్రామంలో ఉత్సవాలు నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పోతురాజు, మాజి వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, నెరుటి సురేష్, పర్కాల వెంకన్న పాల్గొన్నారు.

## హైమద్ కుటుంబానికి రవిచంద్ర పరామర్శ

డోర్నకల్, మే31, ప్రభాతవార్త

ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ఎండి హైమద్‌పాషా కుటుంబ సభ్యులను బుధవారం బిఆర్ఎస్ నియో జకవర్గ నాయకులు డి ఎస్ రవిచంద్ర పరామర్శిం చారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైమద్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఆయన వెంట మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ, చైర్మన్ వీరన్న, కౌన్సిలర్ జనార్ధన్, పర్వీన్, సుల్తానా, సత్తిరెడ్డి, బిక్షంరెడ్డి తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మహబూబాబాద్, మే31, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రవేశపెడుతున్న అభివృద్ధి పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలపై నియోజకవర్గ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో గడిచిన తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం కళ్లముందు కనిపిస్తుందన్నారు. సంక్షేమరంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉత్సవాల్లో అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉత్సవాల ఇంచార్జి అధికారి సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి



రామ్మోహన్‌రెడ్డి, కేసముద్రం ఎంపిపి చంద్రమౌళి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, సినియర్ నాయకులు మార్నేని వెంకన్న, గద్దె రవి, మాలే నాగేశ్వర్‌రావు, విజయ్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హామీతో వివోఏల సమ్మె విరమణ

మహబూబాబాద్, మే31, ప్రభాతవార్త

ఐకెపి వివోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని గత 45రోజులుగా కొనసాగిన నిరవదిక సమ్మెను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామి మేరకు విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. బుధవారం వెలిశాల సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిఐటియు రాష్ట్రబృందం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో జరిగిన చర్చల సందర్భంగా వివోఏల శ్రమను ప్రశంసిస్తూ సమస్యలను ముఖ్యమంత్రి, సెర్ఫ్ సిఈవో దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారన్నారు. జూన్ 2నుండి జరిగే రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో విఓఏలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ నేపథ్యంలో సమ్మె విరమించి విదులకు హాజరవనున్నట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, వివోఏల జిల్లా కన్వీనర్ చింత మౌనిక, నీలం కృష్ణవేణి, పురుషోత్తం, శ్రీలత, ఆకుల వసంత, వినోద, సతీష్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## గీత బీమా దరఖాస్తు గడువును పొడిగించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే31, ప్రభాతవార్త

గీత భీమా ధరఖాస్తు గడువును పొడిగించాలని గౌడసంక్షేమసంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బూరుగు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. గీత భీమా పథకంలో గీత కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వారం రోజుల గడువు ఇవ్వకుండానే గీతకార్మికుల ఆధార్‌కార్డులు ఎక్సైజ్ అధికారులకు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాల జారీచేయడంతో గీత కార్మికులు అయోమయంలో పడిపోయారన్నారు. వెంటనే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించి భీమాగడువును పెంచాలని డిమాండ్ చేశారు.




## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి : కల్లూరి

ములకలపల్లి, మే 31 ప్రభాతవార్త :




కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని గుట్టగూడెం, సాయిరాంపురం గ్రామాలప్రజలు ఉపాధి పనులు చేస్తుండగా వారి వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేసవిలో ప్రభుత్వం మంచినీరు, మెడికల్ కిట్లు, టెంట్లు సరఫరా చేయడంలేదని, కూలీలకు కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, కూలీలకు మీటర్లతో సంబంధంలేకుండా రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, రెండు నెలలు గడిచినా కూలీలకు డబ్బులు వేయడంలేదని కూలీలు చెబుతున్నారన్నారు. అధికారులు స్పందించి కూలీలకు రావాల్సిన డబ్బులు ఇచ్చేవిధంగా, కూలీల సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సవలం మంగమ్మ, కాకా బాబూరావు, నాగమ్మ, కుంజా నాగేంద్రం, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పినపాక మండల వాసి మృతి

**-పలువురికి తీవ్రగాయాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గ్రామశివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పినపాక మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన సోయం శ్రీహరి (45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు సోయం శ్రీహరి దుమ్ముగూడెం మండలం చిన్ననల్లబెల్లి గ్రామానికి భద్రాచలం నుండి ఆటోలో వెళ్తుండగా తూరుబాక గ్రామశివారులో నడికుడి గ్రామానికి చెందిన కాక రాంబాబు, జగిడి విష్ణువర్ధన్‌లు ద్విచక్రవాహనంపై ఎదురుగా వచ్చి ఆటోను ఢీకొట్టారు. దీంతో ఆటోలో డ్రైవర్ పక్కనే ఉన్న సోయం శ్రీహరి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్రవాహనం నడుపుతున్న కాక రాంబాబును స్వల్పగాయాలు అవ్వగా ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చొని ఉన్న జగిడి విష్ణువర్ధన్‌కు చెయ్యి విరిగింది. క్షతగాత్రులను స్థానికులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమ్మితం తరలించారు. జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అగ్నిబాధిత కుటుంబానికి, అనారోగ్య బాధితులకు సీతారామయ్య ట్రస్ట్ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి సర్వం కోల్పోయిన రామిశెట్టి గురువులు కుటుంబానికి యలమంచి సీతారామయ్య ట్రస్ట్ ఆధ్వర్యలో ట్రస్ట్ ప్రతినిధులు బియ్యం, రూ.1500లు, నిత్యావసర సరుకులను అందించారు. అలాగే ఇటీవల డెంగ్యూ జ్వరాల భారిన పడిన అనారోగ్యం పాలైన కరుకు బాబురావు, కరుకు సీతారాములు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.1000ల నగదు, పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య, ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, బర్రి నర్సింహారావు, చుక్కా గణేష్‌రెడ్డి, బైరెడ్డి సతీష్, ఎస్.శ్రీనాథులు, దల్లి వేణుబాబు, కర్రి రవీంద్రకుమార్, ముసలి రాంబాబు, సాయిబాబు, పాల్గొన్నారు.

# మంత్రి పువ్వాడ అజయ్‌ను విమర్శించడం అవివేకం

**- విలేఖరుల సమావేశంలో**

**ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం, మే 31 - ప్రభాతవార్త:



గత కొన్ని రోజులుగా జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, వారి మందిమాగదులు పువ్వాడపై అవాకులు, చవాకులు పేలడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని, మంత్రి పువ్వాడ అజయ్‌ను విమర్శించడం అవివేకం అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మం సంఘటనలు పువ్వాడకు ఏం సంబంధం అని ప్రశ్నిస్తున్నామని, రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప అడ్డదారులు, కుట్రలు, చేయడం ఎంత వరకు న్యాయమన్నారు. ఎవరు హద్దుమీరి ప్రవర్తించరాదని, హద్దు మీరి ప్రవర్తించి కొంతమంది సభ్యసమాజానికి చీడపురుగుల్లా తయారయ్యాయన్నారు. పువ్వాడ మంత్రిగా అయిన దగనగర నుంచి ఉభయ ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారని, పువ్వాడ జిల్లాలోని అందరి ఎమ్మెల్యేలను సమన్వయపరుస్తూ ప్రతీ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తున్నారని, ఎవరు గతంలో చేయని విధంగా ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్లు తీసుకొని ఖర్చు పెట్టారని, ఒక పక్క కేసీఆర్‌ని కూడా ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారని, ఇది చాలా దారుణమన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, జేవీఎస్ చౌదరి, ఎంపీపీ బదావత్ శాంతిలు పాల్గొన్నారు.

# మున్సిపల్ అత్యవసర సర్వసభ్య సమావేశం

కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 31 - ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపాలిటీ అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా 2 నుంచి 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది రోజువారి హాజరు తీసుకునేందుకు బయోమెట్రిక్ యంత్రం కొనుగోలు చేసేందుకు, ఇతర పనులు, అన్ని వార్డుల్లో చేపట్టాల్సిన పనులతో పాటు మొత్తం 38 వర్కులకు సంబంధించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ రఘు, అధికారులు పాల్గొన్నారు.

# నకిలీ బిల్లులతో విత్తనాలు విక్రయాలు

**- విక్రయాలు చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**- సంబంధిత డీలర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు ఏడీఏ వెల్లడి**

చంద్రుగొండ, మే 31 - ప్రభాతవార్త:



నకిలీ బిల్లులతో మండలంలో విత్తనాలు అంటగడుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సుజాతనగర్‌కు చెందిన నాగభూషణం అనే వ్యక్తి కొత్తగూడెంలో ఓ ఫెర్టిలైజర్ షాపులో కంపెనీ యజమాని పేరుతో మిర్చి విత్తనాలు బిల్లులు తీసుకొని విత్తనాలను మండల కేంద్రం గుర్రాయిగూడెంలో అమ్ముతున్నట్లు సమాచారం మేరకు స్థానిక ఎస్సై విజయలక్ష్మీ తమ సిబ్బందితో గుర్రాయిగూడెంలోనే విత్తనాలు అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా విత్తన ప్యాకెట్లను స్వాధీన పర్చుకొని స్టేషన్‌కు తరలించారు. వ్యవసాయ అధికారులైన ఏడీఏ అఫ్జల్ బేగంకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన చంద్రుగొండ స్టేషన్ చేరుకున్న అబ్దుల్ బేగం విత్తన ప్యాకెట్లను బిల్లును పరిశీలించారు. విత్తనాల ప్యాకెట్లు కంపెనీకి అనుమతులు ఉన్న కంపెనీనే అయినా అమ్మిన రైతు పేరు మీద బిల్లు లేకుండా కంపెనీ ప్రతినిధి బిల్లు ఇచ్చిన డీలర్‌పై ఆ ఏరియా ఏవోతో షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నాగభూషనం నాటకం మరో రకంగా ఆరోపణలు వినపడుతున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి ఇదే విధంగా ఎలాంటి బిల్లులు లేకుండానే మండలంలోని కొందరు రైతులకు పలు రకాల కంపెనీల విత్తనాలు అంటగడుతున్నట్లు మండలంలో కొందరు డీలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలంటే లక్షల రూపాయలు పెట్టి అనుమతులు పొందుతూ వ్యాపారాలు చేస్తుంటే ఎలాంటి పెట్టుబడులు లేకుండానే తమకంటే ఎక్కువ విత్తనాలు అమ్ముతూ లక్షలు గడిస్తున్నారని డీలర్లు చెప్తున్నారు. వీటి మాటున నకిలీ విత్తనాలు కూడా గతంలో అమ్మినట్లు ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. ఏది ఏమైనా నాగభూషనం నాటకం బయటపడాలంటే సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే నాగభూషనం నాటకం బయటపడుతున్నట్లు తెలుస్తుంది. చూడాలా మరి మన అధికారుల పనితీరు.



# రైతు దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ, మే 31 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్3న జరిగే రైతు దినోత్సవాన్ని రైతులను సమీకరించి జయప్రదం చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో బుధవారం సొసైటీ పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ అధికారులు, సహకారశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్2 తేదీన సొసైటీ కార్యాలయం ఎదుట, జగన్నాథపురం, పాండురంగాపురం, పుల్లాయిగూడెం, ఉల్వనూరు, బంజర్, రైతు వేదికల ఎదుట పతాకావిష్కరణలు జరుగుతాయన్నారు. 3వ తేదిన రైతు దినోత్సవాన్ని, 4న రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం రైతులకై చేపడుతున్న అభివృద్ధి పథకాలను వివరించాలన్నారు. రైతు వేదికల వద్ద సొసైటీ కార్యాలయంలో సొసైటీ అభివృద్ధిని వివరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల్లో జూన్ 2 నుంచి 23వ తేదీ వరకు రైతు వేదికలను, సొసైటీ కార్యాలయాన్ని రంగురంగుల బల్బులతో విద్యుద్దీకరించాలని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏడీఏ కరుణశ్రీ, ఏవో శంభోశంకర్, కాంపెల్లి కనకేష్, సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## మనోహర్‌బాబుకు సిటీజన్ వెల్ఫేర్ సభ్యుల నివాళి

*లక్ష్మీదేవిపల్లి, మే 31 - ప్రభాతవార్త:*



స్వర్గీయ సోమరాజు మనోహర్‌బాబుకు మృతికి కొత్తగూడెం సిటిజన్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు వేద విద్యా పరిషత్ సభ్యులు, సిటిజన్ వెల్ఫేర్ కమిటీ, కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ సభ్యుడు కొదమసింహం పాండురంగాచార్యులు నివాలులర్పించారు. రేగళ్లలోని ఆయన మృతదేహాన్ని సందర్శించిన పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లూరి కృష్ణ, సతీష్ యాదవ్, మోహన్, కొండి గణేష్, సోని గాంధీ, కొయ్యడ రాజశేఖర్, పురుషోత్తం తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షల్లో సత్తాచాటిన సాయి ఎక్సలెంట్ స్కూల్

**- అభినందించిన రిటైర్డ్ ఎంఈవో**

*జూలూరుపాడు, మే 31 - ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులు గురుకుల పాఠశాల 5వ తరగతిలో ప్రవేశ పరీక్షలో విజయకేతనం ఎగురవేశారు. గురుకుల పాఠశాలలో ఎంపికైన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులను రిటైర్డ్ ఎంఈవో మద్దిశెట్టి వెంకటేశ్వరరావు అభినందించారు. గురుకుల పాఠశాల, ఎంపికైన విద్యార్థులకు విద్యను అందించిన పాఠశాల కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణప్రసాద్ (కేపీ) కృషిని ప్రశంసించారు. రిటైర్డ్ ఎంఈవో మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయిలో సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థుల్లో అత్యధికంగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ... తమ పాటశాల నుంచి 82 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, అలాగే తమ పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక విద్య నుంచి సక్రమంగా చదవడం, రాయడం విద్యాబోధనతో పాటు ప్రతీ విద్యార్థికి పోటీ, పరీక్ష రాసి విజయం సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టీచర్లు పుల్లారావు, నబీన, అనూష, జమున, విజయ, సత్యవతి, శివకుమారి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎడవల్లి

*సుజాతనగర్, మే 31 - ప్రభాతవార్త:*

మండలంలోని రాఘవాపురం గ్రామంలో అంకమ్మతల్లి, మాలచ్చమ్మ తల్లి, ఆంజనేయస్వామి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎడవల్లికి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో లోశెట్టి నాగార్జున, కలవల నాగయ్య, మురిపిటి మాధవరావు, గుండేటి వెంకటరాములు, గుండేటి నాగరాజు, గణేష్, రాంబాబు, రాజు, రాందాస్, మౌళి, సుధీర్, సాయి, గణేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## గడలను సన్మానించిన జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు

*కొత్తగూడెం టౌన్, మే 31 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండ్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు ఘనంగా సన్మానించారు. హెల్త్ డైరెక్టర్‌గా ఐదు సంవత్సరాలుగా దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఎందరికో ఆదర్శంగా నిలిచిన సందర్భంగా యంగ్ డైనమిక్ ఆఫీసర్, డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకే, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు మాట్లాడుతూ... ప్రపంచం మొత్తం కరోనాతో ఇబ్బంది పడుతున్న సమయంలో ఈ రాష్ట్రంలో నేను, మీకు అండగా ఉన్నానని భరోసా ఇచ్చి రాష్ట్ర ప్రజలందరికీ మనో ధైర్యాన్ని నింపి కరోనాను పూర్తిగా కట్టడి చేశ్శారని గుర్తు చేస్తూ మనందరి ఆదర్శ ప్రాయులు, ఎప్పుడు చిరునవ్వు నవ్వుతూ ప్రేమ, ఆప్యాయతలు మనందరికీ పంచుతూ సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదుగు జోగారావు, బండారి నరసింహారావు, దొంతబోయిన నరసింమారావు, శ్రీనివాస్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

## బీఎస్పీకేవీ అధ్యక్షుడిగా సాయికిరణ్

*కొత్తగూడెం టౌన్, మే 31 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీని బలోపేతం చేసే క్రమంలో భాగంగా అన్ని విభాగాల్లో కమిటీలను వేస్తూ ముందుకు పోతోందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బీఎస్పీ రాష్ట్ర చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశానుసారం బీఎస్పీ జిల్లా కార్మిక విభాగానికి అధ్యక్షుడిగా సాయికిరణ్‌ను నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గ సమస్యలపై రాష్ట్ర చీఫ్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్‌ల నేతృత్వంలో పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. అనుక్షణం కార్మిక, కర్షక సమస్యలపై వారి పక్షాన పోరాడతామని స్పష్టం చేశారు.

## పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు జరగాలి

*చుంచుపల్లి, మే 31 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు పండుగ వాతావరణంలో అంబరాన్ని తాకేలా ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ బదావత్ శాంతి అన్నారు. స్థానిక జెడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు జరిగే రోజువారికార్యక్రమాలను వివరించి శాఖల వారీగా బాధ్యతలను ఏర్పాటు చేయడమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో మందా మంగమ్మ, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఎంపీవో గుంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాతామధు జన్మదిన వేడుకలు

*జూలూరుపాడు, మే 31 - ప్రభాతవార్త:*

మండలంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఖమ్మం బీఆర్ఎస్ అధ్యక్షుడు తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఎంపీపీ లావుడ్యా సోనీ, మాజీ మండల అధ్యక్షుడు చౌడం నరసింహారావు, వేల్పుల నరసింహారావు, మోదుగు రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# కాట సరే మరి లోడు సంగతేంటి ?

## రోజులు గడుస్తున్నా కదలని బస్తాలు

- నిద్రావస్తలో వ్యవసాయ శాఖ
- కల్లాల్లోనే మగ్గుతున్న మొక్కజొన్న బస్తాలు
- లారీలు అందుబాటులో లేవని చేతులెత్తేసిన పరపతి సంఘాలు,వ్యవసాయశాఖ
- రైతే లారీ తెచ్చుకోవాలంటూ హుకూం
- ప్రభుత్వ సొమ్ము ఆగమాగం







*చింతకాని, మే 31, ప్రభాతవార్త :*
దేవుడు కరుణించిన పూజారి కరుణించలేదట అన్న సామెతకు తీసిపోదు నేడు రైతన్నల పరిస్థితి. వ్యవసాయం చేసి పంట పండించడం ఒక ఎత్తు అయితే అది అమ్ముకోవడం రైతులకు కత్తి మీద సాముల మారింది. అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకి కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం రైతుకు కొంత ఉపశమనమే అయిన చివరకు మొక్కజొన్న రైతుకు వ్యధే మిగులుతుంది.... అనడంలో సందేహం లేదనిపిస్తుంది. రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వానికి క్షేత్రస్ధాయి అధికారుల తీరు వల్ల తల వంపులు తప్పడం లేదు. రైతులకు ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకూ ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు చేసింది. కానీ కాటా వేసిన బస్తాలను తరలించడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. చింతకాని బోనకల్ మండలాలలో వేల బస్తాలు కాటా వేసి నెలల కొద్ది కల్లాల్లోనే నిల్వ ఉండటంతో రైతులు బస్తాల దగ్గర పడిగాపులు గాయల్సిన పరిస్దితి నెలకొంది. సొసైటీలు వ్యవసాయ అధికారుల తీరుతో రైతన్నకు ఇబ్బందులు తప్పడం లేదు. కాటా వేసిన బస్తాలు భద్రపరచడం రైతుకు పెను సవాలుగా మారింది. ఒక పక్క ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో మరలా పంటలు వేసుకునే రైతన్నకు అకాల వర్షాలు మరో పక్క పశువులతో బస్తాలకు ముప్పు ఉండటంతో వాటిని కాపాడుకునే క్రమంలో అష్టకష్టాలు పడుతున్నామని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేశాక దాని బాధ్యత ప్రభుత్వ అధికారులదే అవుతుంది. కనీసం టర్పలిన్ పట్టాలు అందించినా వాటిపై కప్పి బస్తాలను జాగ్రత్తగా భద్రపరిచే అవకాశం ఉండేది. కానీ కాటా వేశాం మా పని ఐపోయింది... అన్నట్లు వ్యవసాయ అధికారులు, సొసైటీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు రైతులకు తలనొప్పిగా మారింది. మార్క్ఫెడ్ కేంద్రాల్లోకి ఒకటో, రెండో లారీలు వస్తే వాటిలో సొసైటీ డైరెక్టర్లు తనకు అనుకూలంగా ఉన్న వారి బస్తాలు లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అదేంటి అని అడిగితే సొంతంగా లారీలు తెచ్చుకోండి. లేకపోతే మేము లారీలను ఉండాల్సిందేనని సమాధానాలు చెప్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంపించి పలువురు రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## వినియోగదారుల నడ్డి విరుస్తున్న గ్యాస్ ఏజెన్సీ




*అశ్వాపురం,మే31,ప్రభాతవార్త.*
ఇంట్లో వాడుకునే ఒక్కో గ్యాస్ సిలిండర్పై 58 రూపాయలు అదనంగా బాదుతూ వినియోగదారుల నడ్డి విరుస్తుంది మండలంలోని అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ.మండలంలో అధికారికంగా రెండు హెచ్పి గ్యాస్ ఏజెన్సీలున్నాయి. ఒకటి బారజల కర్మాగార ఉద్యోగులు నివాసముండే గౌతమీనగర్ మరొకటి మంచికంటినగర్లో అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ. గౌతమీనగర్లోని గ్యాస్ ఏజెన్సీ ఒక్కో గ్యాస్ సిలిండర్ను 1142రూపాయలకు విక్రయిస్తుండగా,అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులపై అదనపు భారం మోపుతుంది.హిందుస్తాన్ పెట్రోలియం సంస్థ ఒక్కో సిలిండర్ విక్రయించినందుకు జీఎస్టీతో కలుపుకొని 67రూపాయలు కమీషన్ డీలర్కు చెల్లిస్తుంది.పదికిలోమీటర్లలోపు సిలిండర్ డోర్ డెలివరిచేసినా 1142రూపాయలు మాత్రమే తీసుకోవాలి.దూర ం చేరవేస్తున్నామనే నెపంతో అశ్వాపురం తప్ప ఎక్కడికి చేరవేసినా 1200రూపాయలు వసూలు చేస్తున్నారు. వినియోగదారులకు వాస్తవధర తెలియకపోవడం,ఎవరికి వారు మాది ఒక్క సిలిండరేకదా అనుకోవడంతో ఏజెన్సీ ఆడిందే ఆట,పాడిందే పాటగా ధర కొనసాగుతుంది.

**గ్యాస్ వాడకంపై తనిఖీ జాబితా పేరుతో మరోబాదుడు :** పెట్రోలియం మంత్రిత్వశాఖ ఉత్తర్వుల ప్రకారం రెండు సంవత్సరాలకొకసారి ప్రతి వినియోగదారుడి ఇంట్లోవున్న గ్యాస్ సిలిండర్,పైప్లైన్ మరియు స్టౌను తనిఖీచేసి,వాటి వాడకంపట్ల వినియోగదారులకు అవగాహన కల్పించాక తనిఖీచేసే సంస్థలకు హెచ్పి జనరేట్చేసిన సొమ్మును వినియోగదారుడు భరించాల్సి వుంటుంది. గౌతమీనగర్లోని డీలర్ వారి పరిధిలోని 1000కనెక్షన్లను ఉచితంగా తనిఖీలుచేసి చేయగా,అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ కొత్తగూడెంలోని ఫ్లోరెన్స్ ఎల్పిజి మాండటరీ సంస్థకు తనిఖీ బాధ్యతలు అప్పగించగా వారు ప్రతి ఇంటికివెళ్ళి ఎలాంటి తనిఖీలు చేపట్టకుండానే,అవగాహన కల్పించకుండానే గ్యాస్ పుస్తకం తెప్పించుకొని ఫారంలోవున్న సూచనలు,జాగ్రత్తలు పైనుండి కిందిదాకా రైట్ టిక్పెట్టి ఒక్కో కనెక్షన్ నుండి 236రూపాయలు వసూలు చేశారు.

**అశోక్,జిల్లా హెచ్పిసిఎల్ సేల్స్ మేనేజర్ :** గ్యాస్ సిలిండర్ అధికధరలకు విక్రయించడం,గ్యాస్ తనిఖీ జాబితా మాండటరీ విషయాన్ని వార్త హెచ్పిసిఎల్ జిల్లా సేల్స్ మేనేజర్కు తెలియజేయగా 10కిలోమీటర్లలోపు గ్యాస్ ఉచిత డోర్డెలివరి చేయాలని,దూరమైతే నామమాత్రపు ఖర్చులు తీసుకోవాలని,మాండటరీ విషయంలో ప్రతి ఇంట్లోని గ్యాస్ కనెక్షన్ తప్పనిసరిగా తనిఖీ చేయాలని, వినియోగదారులకు గ్యాస్ వినియోగంపట్ల అవగాహన కల్పించాలని,గ్యాస్ తనిఖీ మాండటరీని ఇకనుండి 5సంవత్సరాలకొకసారి చేశారని,అధికరేట్లు వసూలుచేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31:*



మణుగూరు మున్సిపాలిటీలోని కొత్తకొండాపురం గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్ పాషా, కాటిబోయిన నర్సింహారవు, కె.రవీందర్, కృష్ణ, వెంకటరమణ, నాగస్వరూప, జాన్సీరాణి, భారతి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును పరిశీలించిన డీఎంఅండ్హెచ్వో డాక్టర్ శిరీష

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31:*
మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని డీఎంఅండ్హెచ్వో డాక్టర్ శిరీష బుధవారం పరిశీలించారు. అక్కడ ప్రజలకు అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. కళ్ల అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కంటి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి ఆపరేషన్కు సిద్ధం చేయాలని సూచించారు. మణుగూరులోని మూడు టీంలకు గాను రెండు టీంలు పూర్తయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పర్శాయా నాయక్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంత్, డాక్టర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అతి చేరువలో మారుతి సుజికి సేవలు

### -మణుగూరులో మారుతి షోరూం

### ప్రారంభించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31:*
ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ వాహన శ్రేణి అభివృద్ధి చేసుకుంటూ నాణ్యమైన సేవలు అందిస్తున్న సంస్థ నూతనంగా స్థానిక ప్రజలకు అతిచేరువలో మారుతిసుజికి సేవలు అందజేసేందుకు కొత్తగా షోరూం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంతోష్ మారుతి షోరూం ప్రారంభించి మాట్లాడారు. మణుగూరులో నూతన షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందని స్థానిక ప్రజలకు వాహన సేవలు అందించడంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ కల్పనకు కూడా షోరూం దోహదపడుతుందన్నారు. అనంతరం సంతోష్ మారుతి మేనేజింగ్ డైరెక్టర్ చుక్కపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ మణుగూరు ప్రజలకు మారుతి సేవలు అందించేందుకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. తమ సంస్థ కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తూ మారుతిసుజికి వారి అత్యున్నతమైన పురస్కారాలు అందుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఛైర్మన్ చుక్కపల్లి జగన్మోహన్రావు మాట్లాడుతూ తమ సంస్థ ప్రస్థానం 1983లో ప్రారంభమైందని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వారి అశీస్సులతో దినదినాభివృద్ధి చెందుతున్నామన్నారు. నూతన కార్ల విక్రయం, మారుతి డ్రైవింగ్ స్కూల్, సర్వీసుల సేవలు అందుబాటులో ఉంటాయని దాదాపు 200 మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, భద్రాచలం ఎంపీఐ తోట తిరుపతి, చుక్కపల్లి కృష్ణ ప్రసాద్, గుంటపల్లి శ్యామ్కుమార్, అబ్దుల్ అమీద్, రవి కుమార్, సాయితేజా ఆటోమొబైల్స్ యాజమాని కె.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# బి.టెక్. మొదటి సంవత్సరం ఎస్.బి.ఐ.టి విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం విద్యా విభాగం, మే 31, (ప్రభాతవార్త):

జేఎన్‌టియు బుధవారం విడుదల చేసిన బి.టెక్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఖమ్మం ఎస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈసీఈ మొదటి సంవత్సరం విభాగం విద్యార్థిని వై. అనూహ్య 94 %, ఎ. సాయి తేజస్ సీఎస్ఇ (ఏఐ అండ్ ఎంఎల్), సీహెచ్. రాధిక (ఈసీఈ)లు 92% మార్కులతో యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ స్థానాల్లో నిలిచారని తెలిపారు. సాయి తేజస్ మ్యాట్రిక్స్, కాలిక్యులెస్ సబ్జెక్టులలో 100 మార్కులు సాధించినట్లు తెలిపారు. సీహెచ్ అజయ్ కుమార్ 90.74 %, ఎస్‌కె. ఆయేషా అంజుం 90.63 %, పి. కావ్య 90.32%, బి.ఉషశ్రీ 89.89 %, ఎండి ఆయేషా



89.53%, మార్కులతో యూనివర్సిటీలో ఉత్తమ స్థానాలలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను బుధవారం ఏర్పాటు చేసిన అభినందనల సభలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల్ రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్స్ డైరెక్టర్స్ డా. ఏవివి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జి. సుభాష్ చందర్, డా. జె.రవీంద్రబాబు తదితరులు విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# భక్తుల కొరకు భద్రాద్రిలో అన్నప్రసాద నిలయం ప్రారంభం

**-రామయ్య సేవలో నృసింహ సేవావాహిని డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి**

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త):

ఆకటి వేల అన్నమా సేవలందించాలనే దృఢ సంకల్పంతో భద్రాద్రి దివ్య క్షేత్రంలో శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో జూన్ 1నుండి నిత్యాన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చైతన్య స్వామి తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాద్రి రామయ్య దర్శనార్థం దేశ నలుమూలల నుండి భక్తులు వస్తున్నారని, ఎంతో మందికి అన్న ప్రసాదం గురించి సరైన అవగాహన లేక ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించాలని శ్రీ నృసింహ సేవా వాహిని ఆకాంక్ష కరోనా కష్టకాలంలో మొదలైన అన్న ప్రసాదన వితరణ నాటి నుండి నేటి వరకు నిర్విరామంగా కొన్ని లక్షల మందికి



అన్న ప్రసాదాన్ని అందించడం జరిగింది. కానీ రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులకు ఎన్నో సార్లు మజ్జిగ, అన్నప్రసాద వితరణ చేసినప్పటికి ఏదో తెలియని లోటు లా భావించి ప్రతి నిత్యం ఆకటి వేళ పట్టెడన్నం పెడితే మంచిదని, ఇది దైవ సంకల్పమని తలచి ఇంతటి మహత్తర కార్యక్రమానికి పూనుకున్నామని అన్నారు. అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న, అన్నదానం చాలా విశేషమైనదని, అన్నదం దొరకని ప్రదేశంలో అన్నప్రసాదాన్ని అందిస్తే ఎంతో పుణ్యం వస్తుందని మనకు శాస్త్రాలు తెలుపుతున్నాయి. అలానే ఈ మన్యంలో నిజంగా నిత్యం అన్నప్రసాదాన్ని అందించడం మా నృసింహ సేవా వాహిని పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ అందరికీ ఇదే మా శుభ ఆహ్వానంమని అన్నారు. అన్ని జన్మలలో ఉత్తమ మైనది ఈ మానవ జన్మ, ఈ జన్మను సార్థకతం చేసుకోవడానికి ఏకైక మార్గం సమాజసేవేనని ప్రతి ఒక్కరూ ఈ అన్నప్రసాద కార్యక్రమంలో పాలొగని తరించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సలహాదారులు శ్రీధర్ స్వామి, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసంకటహర వెంకటేశ్వర

# స్వామి ఆలయంలో శిల, ధ్వజస్థంభ ప్రతిష్ట


**-భారీ సంఖ్యలో హాజరైన భక్తజనం**

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త):

దుమ్ముగూడెం మండల పరిధిలోని బైరాగులపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీసంకటహర వెంకటేశ్వర స్వామి ఆలయంలో శిల, ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా శాస్త్రయుక్తంగా వేదపండితులు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు జరిగాయి. ఉదయం 8 గంటల 13 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట, శిలా ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం 10.30 గంటలకు శ్రీభూనీలా



సమేత సంకట హర వెంకటేశ్వరస్వామి వారి శాంతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.



ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు డా. రమణమూర్తి, డా.పద్మజ, వేదపండితులు కాకరాల శర్మ, సుదిమల్ల శ్రీమన్నారాయణాచార్యులు, ఆలయ అర్చకులు భీష్మాచార్యులు, ఆరుట్ల రాజగోపాలాచార్యులు, గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

**-స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య :** బైరాగులపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీసంకట హర వెంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్థంబ ప్రతిష్ట కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకుని వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ర్యాంపును అదుపు చేయాలి

**-సీపిఐ (ఎం.ఎల్) ప్రజాపంథ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామ సమీపంలో గోదావరి వద్ద ఉన్న ఇసుక ర్యాంపు ద్వారా నిబంధనలను గాలికి వదిలి చట్టాలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక ర్యాంపును అధికారులు అదుపు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథ దుమ్ముగూడెం మండల నాయకులు సాయన్న, నారాయణలు డిమాండ్ చేశారు. గోదావరి నది నుండి ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో ఇసుకను తోడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చట్ట విరుద్ధంగా నడుపుతున్న ఇసుక ర్యాంపుపై అధికారులు పట్టించుకోవడం లేదని, దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని వారు డిమాండ్ చేశారు.

# దుమ్ముగూడెం ఇంచార్జ్ తహసిల్దార్‌గా మణీధర్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల ఇంచార్జ్ తహసిల్దార్‌గా మణీధర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అశ్వాపురం మండలంలోని డిప్యూటీ తహసిల్దార్‌గా పనిచేస్తున్న మణీధర్‌ను దుమ్ముగూడెం ఇంచార్జ్ తహసిల్దార్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. ఆ ఉత్తర్వుల మేరకు దుమ్ముగూడెం ఇంచార్జ్ తహసిల్దార్‌గా మణీధర్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇంచార్జ్ తహసిల్దార్‌గా ఉన్న ప్రతాప్ దుమ్ముగూడెం డీటీగా కొనసాగనున్నారు.




# రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31:*

మణుగూరు పీఏసీఎస్ కార్యాలయం నందు రైతులకు బుధవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు చేతుల మీదుగా జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు రామ్మోహన్‌రావు, సొసైటీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31:*



మణుగూరు మండలం బాపూజీనగర్‌లో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యం బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దల తిరుమలరావు, ఉడతానేని రవి, కట్ట రాజ్‌కుమార్, శ్రీను, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31:*




మణుగూరు మండలంలో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. బుధవారం ఈ కాంట్రాక్టు కార్మికుల సమ్మె శిబిరాన్ని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యచారి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్కి నర్సింహారావు, ఎస్‌కె సర్వర్, కామిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**-పిఎసిఎస్ చైర్మన్ రవి శేఖర్ వర్మ**

*పినపాక ప్రభాతవార్త :*

జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించాలని ఆ సంఘ అధ్యక్షుడు రవిశేఖర్‌వర్మ తెలియజేశారు. మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్‌లో గల పిఎసిఎస్ సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షులు రవి శేఖర్ వర్మ అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 2న కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేయాలని, జూన్ 3న రైతుల దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పినపాక మండలంలోని రైతు వేదికలు అయిన ఇ బయ్యారం, జానంపేట, కరకగూడెం, అనంతారం రైతుం వేదికలలో రైతులతో ఘనంగా రైతుదినోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. వేడుకల్లో ఉమ్మడి పినపాక మండల రైతులు తమ పరిధిలో ఉన్న రైతు వేదికలలో అధిక సంఖ్యలో పాల్గొనేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డైరెక్టర్లు రావుల కనకయ్య, గుణిగంటి సమ్మయ్య, ముద్దం సతీష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మణ్‌రావు, రమేష్, కేశవరావు, అనిల్, ప్రశాంత్, సంఘం సీఈఓ సునీల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఎర్రబెల్లి హామీమేరకు వీఓఏల సమ్మె విరమణ

*అశ్వాపురం,మే31,ప్రభాతవార్త.*



రాష్ట్ర పంచాయతీ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు యూనియన్ నాయకులకు ఇచ్చిన హామీమేరకు వీఓలు గత 44రోజులుగా వీఓఏలు చేస్తున్న సమ్మెను విరమించుకున్నట్లు వీఓఏల జిల్లా కార్యదర్శి సురకంటి అరుణ తెలిపారు.గ్రామ మహిళా సమాఖ్యల ద్వారా వీఓఏలు పొదుపు సేకరణ,అనేక సంక్షేమ కార్యక్రమాల్లో అవిశ్రాంతంగా పనిచేస్తున్నట్లు మంత్రి గుర్తించారని,ప్రతినెల వేతనాలు చెల్లించేందుకు, అర్హులైన వీఓఏలను సీసీలుగా ప్రమోషన్లు చేస్తామని,ఎస్‌హెచ్‌జి విఎ లైవ్ మీటింగ్‌రద్దు తదితర అంశాలను సీఈఓతో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు చర్చల్లో పాల్గొన్న నాయకులు తెలిపినట్లు అరుణ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వీఓఏల సమావేశంలో అరుణ మాట్లాడుతూ సమ్మెకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో మండల అధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శి రమాదేవి,కోశాధికారి సత్యవాణి, నాగరాజకుమారి, సుజాత, గోవిందమ్మ, ముత్తయ్య, శ్రీను, లత, స్వరూప, హైమ, కవిత, భవాని, హైమావతి, సుగుణ, వాణి, కరుణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు ప్రథమ చికిత్సమాత్రమే చేయాలి

**జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.శిరీష**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.శిరీష ఆద్వర్యంలో వైద్య బృందం బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.పలువురు ఆర్ఎంపీలు వైద్యఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా,నియమ నిబంధనలుకు విరుద్ధంగా,వైద్య,విద్యనభ్యసించి గుర్తింపు పొందిన వైద్యుల తరహాలో గదుల్లో మంచాలు ఏర్పాటు చేసి వైద్యం కొనసాగించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.అటువంటి క్లినిక్‌లను తక్షణమే మూసివేశారు.ఆర్ఎంపీలు పరిమితికి మించి వైద్యం చేసి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది కలిగిస్తే ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.శిరీష అన్నారు.దీర్ఘకాలిక ,ప్రమాదకర వ్యాదులకు వైద్యం చేయవద్దని ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని ఆర్ఎంపీలకు సూచించారు.వైద్యసహాయం కొరకు వచ్చేవారి పేర్లను నమోదు చేసి,ప్రాథమిక చికిత్స అందజేసి మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వఆసుపత్రికి తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో డా.మధు,డా.పర్షియానాయక్,మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు,లింగ్యా నాయక్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజలు భయపడవద్దు: ఎమ్మెల్యే రేగా కాంతారావు

**వాతవరణ మార్పుల వల్లే జ్వరాలు వస్తున్నాయి**

**డ్రైనేజీల మురుగును వెంటనే శుభ్రం చేయాలని అధికారలుకు ఆదేశాలు**

*కరకగూడెం,భాతవార్త:*



మురుగు నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు.కరకగూడెం ఎస్సీ కాలనీలో జ్వరాలు ప్రబలి ఇద్దరు మృత్యువాత పడగా మరికొందరు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్.పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎంహెచ్‌వో డా.జెవిఎల్ శిరీషతో కలిసి కరకగూడెం ఎస్సీ కాలనీలోబుధవారం పర్యటించారు.ఆ ప్రాంతంలో వ్యాదులు ప్రబలటానికి కారణాలను అడిగి తెలుకున్నారు.స్థానికలు మురుగునీరు నిల్వ ఉండంతో దోమలు విపరీతంగా ఉన్నాయని తెలిపారు.వెంటనే ఆయన డ్రైనేజీలను పరిశీలించి కాలువల్లో ఉన్న మురుగును వెంటనే శుభ్రం చేయాలని పంచాయతీ అధికారులుకు ఆదేశాలు జారి చేశారు.గ్రామాల్లో ఎప్పటికప్పుడు కాలవలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.అనంతరం గ్రామ పంచాయతీలో ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాకారి డా.శిరీష మాట్లాడారు ప్రజలు ఎవరు భయపడవద్దని వాతవరణ మార్పుల కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయని అందరూ పరిసరాల శుభ్రతతోపాటు ఇండ్లలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని కూలర్లు,టైర్లు పాతకుండులలో నిల్వనీరు లేకుండా జాగ్రతలు తీసుకోవాలని,ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని,అందురు కోంతకాలం పాటు కాచి చల్లార్చిన నీటిని వడబోసుకొని తాగాలని సూచించారు.డా.పర్షియానాయక్, డా.మధు,జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది లింగ్యనాయక్, క్రిష్ణ, తధితరులు,పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

*చిట్యాల, మే 31, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బుధవారం సందర్శించారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేసిన మక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్‌ఫోర్ట్‌లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, నిర్వాహకులు చూడాలని ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట సివిల్ సప్లై డిటీ రజాక్, ఆర్ఐ రాజు, ఐకేపి అధ్యక్షురాలు ఉమ, రైతులు తదితరులు ఉన్నారు.

# జిల్లా పరిషత్ చైర్మన్ కనకయ్య రాజీనామ చేయాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ నుంచి పదవి చేపట్టిన జిల్లా చైర్మన్ కోరం కనకయ్య బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని వెంటనే జిల్లా పరిషత్ చైర్మన్‌కు రాజీనామ చేయాలని ఆ పార్టీ టేకులపల్లి మండల అధ్యక్షుడు బోమ్మెర్ల వరప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ నుండి ఇల్లందు నియోజకవర్గం నుండి గెలుపొందిన అప్పటి



ఎమ్మెల్యే కోరం కనకయ్య అభివృద్ధి అంటూ టీఆర్ఎస్ పార్టీలో చేసి గత ఎన్నికల్లో ఓడిపోయిన ఆయనకు జెడ్పీటిసి పదవి బీఫాం ఇచ్చి జిల్లా పరిషత్ చైర్మన్ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞగా ఉండకుండా పార్టీని విమర్శిస్తున్నా ఘనత కోరం కనకయ్యకే దక్కిందన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌పై ఆయన చేసిన విమర్శలు సరైందికాదని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే తమ పదవికి వెంటనే రాజీనామ చేయాలని లేని యెడల ప్రజలు తగిన గుణపాఠం చేబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు వరప్రసాద్, బోడ బాలునాయక్, అధికార ప్రతినిధి భూక్య కిషన్‌నాయక్, జిల్లా నాయకులు బానోత్ రామానాయక్, చీమల సత్యనారాయణ, భూక్య పాపానాయక్, తేజావత్ రవి, బానోత్ రవికుమార్‌నాయక్, జాటోత్ నరేష్‌నాయక్ , రంగా తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో అయ్యప్ప స్వామి దేవాలయం శిలాస్థాపనం

కామేపల్లి, మే 31 ప్రభాతవార్త: కామేపల్లిలో అయ్యప్ప స్వామి దేవాలయం శిలాస్థాపనను వైభవంగా బుధవారం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా అయ్యప్ప భక్తమండలి, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సంయుక్త ఆధ్వర్యంలో శిలాస్థాపనం కార్యక్రమం





కేరళ గురుస్వామి మాధవన్, నంబూద్రి గురు స్వామిలచే గ్రామ పెద్దలు, భక్తుల భాగస్వామ్యంతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఖమ్మం వాస్తవ్యులు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దాసరి భాస్కరరావు, కన్నయ్య, అఖిలభారత అన్నదాన ట్రస్ట్ చైర్మన్ తాండ్ర రాంప్రసాద్ గురుస్వామి, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుప్తా చంద్రశేఖర్, పగడాల కిషోర్, ఇల్లందు అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ కొప్పు రావూరి భాస్కర్‌రావు, అజ్మీరా రామదాసు, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, రామకృష్ణాపురం సర్పంచ్ జర్పల రామారావు, మండల రైతు బంధు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాస్‌రావు, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్, టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, అంగోత్ రమేష్, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు పాల్గొని పూజలు నిర్వహించారు. అదే విధంగా ఎంపిపి బానోత్ సునీత రాందాస్, గ్రామపెద్దలు కోటగిరి రాము, భాగం రంగారావు, భూక్యా లాలు, భూక్యా శ్రీను నాయక్, అజ్మీర పాపియా, జాటోత్ హీరాలాల్, అజ్మీరా రామచంద్ర, పోలూరి రామచంద్రయ్య, పేరసాని సందీప్, బైరోజు శ్రీనివాసచారి, గండమాల చందర్‌రావు, కామేపల్లి అయ్యప్ప భక్తమండలి కమిటీ అధ్యక్షులు కన్నమాల వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు భాగం రామారావు, తంగిలపల్లి తిరుపతయ్య, కన్నమాల రాంబాబు, కామ వెంకటేశ్వర్లు, గట్ల వెంకన్న, బండి వెంకటేశ్వర్లు,



కాసిపోయిన నవీన్, అమిరిబోయిన తిరుపతయ్య, తాతా నరేష్, జె.పాపారావు, కేలోత్ కిషన్, గొట్టం మురళి, భూక్యా రమేష్, గట్ల ఉపేందర్, వెన్ను నాగేశ్వరరావు, దుంపటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కామేపల్లి అయ్యప్ప భక్త మండలి కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.... అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## ప్రమాదభరితంగా ఉన్న కరెంటు స్తంభాలు తొలగింపు

కామేపల్లి, మే 31 ప్రభాతవార్త : ముచ్చర్ల గ్రామ పంచాయితీలో ప్రమాదభరితంగా ఉన్న, వంగిపోయిన, దెబ్బతిన్న ఐరన్ పోల్స్‌ను సర్పంచ్ జాటోత్ జాయి లూసీ ఆధ్వర్యంలో బుధవారం తొలగించారు. వాటి స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడ్ మహేందర్, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, లైన్‌మెన్, విద్యుత్ శాఖ, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియ



కామేపల్లి, మే 31 ప్రభాతవార్త : కొత్తలింగాల లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన తురక సాధిక, హరిబాబుల వివాహ వేడుకకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావులు .నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్‌నాయక్‌లు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య నూతన వస్త్రాలు అందజేసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, రావూరి సతీష్, దేవేండ్ల వెంకన్న, దేవుండ్ల కొండ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించండి



కామేపల్లి, మే 31 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించాలని ఎంపిపి బానోత్ సునీత రాందాన్, ఎంపిడివో కుడుముల విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపివో జీవిఎస్ పిలుపు నిచ్చారు. 21రోజుల పాటు ప్రతిష్ఠాత్మకంగా గ్రామగ్రామన, వాడవాడల్లో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ, విజయవంతంపై కామేపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులతో నిర్వహించిన సన్నాహాక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంను ప్రజలకు చాటి చెప్పాలని అన్నారు. ఉత్సవాలను కోలాహలంగా పండుగ వాతావరణంలో అందరి భాగస్వామ్యంతో నిర్వహించాలని కోరారు. దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు కీలకపాత్రను పోషించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏవో బి.తారాదేవి, ఏపిఎం కట్టా సురేందర్‌బాబు, పిఆర్ ఏఈ వాసు, పశువైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, ఎం.పార్వతి, ఏఇవోలు ఉషా, ప్రతిభ, బి.మహేష్, బి.జగదీష్, సర్పంచ్‌లు బి.బాలు, కిన్నెర నాగయ్య, విజయ, జర్పల రామారావు, గుగులోత్ దేవి, శౌరి, మూడ్ దుర్గాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు పాల్గొన్నారు.





## కోయగూడెం ఓపెన్‌కాస్టులో ఆడిట్ కమిటీ పర్యవేక్షణ



టేకులపల్లి, ప్రభాతవార్త: కోయగూడెం ఓపెన్‌కాస్టులో సెఫ్టీ ఆడిట్ కమిటీ సభ్యులు బుధవారం పర్యావేక్షణ చేశారు. ఆనంతరం సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి ఓపెన్‌కాస్టు మైన్‌లో లైట్ మోటర్ వాహానాలు, వాటి కదలికలు, ఉద్యోగుల రవాణాకోసం వాహనాలపై భద్రత అవగాహన పక్షోత్స వాలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆడిట్ సభ్యులు శివప్రసాద్, గని మేనేజర్ సౌరబ్ సుమన్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, రాజు, కమిటీ సభ్యులు అశోక్, శ్రీనివాస్, నాగేశ్వరావు, రాము, రాకేష్, శర్మ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న ఉద్యోగికి ఘనంగా సన్మానం

టేకులపల్లి, ప్రభాతవార్త:



సులానగర్ ప్రాథమిక వైద్యశాలలో పబ్లిక్ హెల్త్ నర్సుగా పనిచేస్తూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా మోరంపల్లి బంజార ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న ముత్తవరపు సత్యవతిని బుధవారం ఘనంగా సన్మానించారు. వైద్యాధికారి కందుల దినేష్ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గుర్తింపు పొందిన ఉద్యోగికి పదోన్నతి రావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, వీసం శకుంతల, గుజ్జ విజయ, ఏఎన్ఎంలు, ప్రాథమిక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం : ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : జూన్ రెండు నుంచి రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తెలిపారు. ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు పండగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. రాష్ట్ర ఆవిర్భవించి పదేళ్ల పూర్తయిన సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. సాధించిన విజయాలను ప్రజలకు తెలిసేలా నిర్వహించాలని అధికారులను కోరారు. ఉత్సవాలు గ్రామాలలో, ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. రోజువారీగా నిర్ణయించిన విధంగా ఉండాలని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, బీఆర్ఎస్ నాయకుడు పులిగండ్ల మాధవరావు, టీజీబీకేఎస్ ఉపాధ్యక్షుడు రంగనాథ్, పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాసరెడ్డి, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, గిన్నారపు రాజేష్, దేరంగుల పోశం, రాఘవరపు రాకేష్‌లు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్నాలజీతో రైస్ మిల్ ఏర్పాటు చేయండి

### డాక్టర్ పల్లా దృష్టికి రైతు సమస్యలు

*దమ్మపేటఏజెన్సీ,మే 31, ప్రభాతవార్త:*

ప్రభుత్వ సహకార యాజమాన్యంలో రైస్ మిల్ ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ రావు జోగేశ్వరరావు రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. హైదరాబాదులోని రాష్ట్ర రైతు బంధు కార్యాలయంలో ఆయనను బుధవారం రావు జోగేశ్వరరావు కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కరీఫ్‌లో 11.7 లక్షల క్వింటాలు రబిలో 2.16 లక్షల క్వింటాల ధాన్యం రైతుల నుంచి

ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. వీటిని ప్రైవేటు మిల్లుల్లో మిల్లింగ్ చేయడానికి రబిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మిల్లర్లు తరుగు అధికంగా తీసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని, దీనికి పరిష్కారంగా ప్రభుత్వ సహకార రంగంలో రైస్ మిల్ ఏర్పాటు చేయాలని కోరారు. రైస్ మిల్ నుంచి ఉత్పత్తి అయిన తవుడు నుంచి తయారు చేసే రైస్ బ్రాండ్ ఆయిల్‌కు అధిక డిమాండ్ ఉందని తెలిపారు. ఈ బాధ్యతను ఇప్పటికే వంట నూనెల వ్యాపారంలో ఉన్న టిఎస్ ఆయిల్ ఫెడ్‌కు అప్పగించాలని కోరారు. రాష్ట్రంలో అధిక విస్తీర్ణంలో ఫామాయిల్ సాగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతుందని, భవిష్యత్ అవసరాల కోసం ఫామాయిల్ సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. దీని ద్వారా దిగుమతి చేసుకుంటున్న సీడ్ లీవ్స్ స్థానంలో స్థానిక సీడ్ లీవ్స్ ఉత్పత్తి చేసుకుంటే విలువైన విదేశీ మారకద్రవ్యం ఆధా చేసుకోవచ్చని, తెలంగాణలో వేగంగా పామాయిల్ సాగు విస్తరిస్తున్నందున ఫామాయిల్ పరిశోధన స్థానం మంజూరుకు కృషి చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లాలో కొబ్బరి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో అత్యధికంగా సాగవుతుందని, పంట మరింత విస్తరణకు అవకాశం ఉందని, రైతులు ఆధునిక వంగడాలను నాటుకోవడానికి



ఆసక్తి చూపుతున్నారని, రైతుల ఆసక్తికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వంచే కో కో సట్ సీడ్ డవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేసి కొబ్బరి పరిశోధనా కేంద్రం మంజూరు చేయించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో రైతులకు బ్యాంక్ మార్టీ గేట్ రుణాలు పొందడానికి ధరణిలో అవకాశాల కల్పించాలని విన్నవించారు. ఈ సందర్భంగా తెలియజేసిన సమస్యలపై పల్లా రాజేశ్వరరెడ్డి సానుకూలంగా స్పందించారని రావు జోగేశ్వరరావు తెలిపారు.

# ఘనంగా ద్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం

### హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

*దమ్మపేట/దమ్మపేట రూరల్, మే 31 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో గల శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో



బుధవారం ద్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. పురోహితులు కామవరపు విజయమారుతీశర్మ, గొడవర్తి సంపత్ కుమార్ అపలా చార్యల వేదమంత్రాల నముడ భక్తిశ్రద్ధలతో భక్త జనసందోహం మధ్య వేడుకలు



జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాగా ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతిష్ఠా మహోత్సవం పురస్కరించుకొని ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ప్రతిష్ఠా వేడుకలలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ తదితరులు దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, పట్టణ



ప్రముఖులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## ద్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే తాటి

*దమ్మపేటఏజెన్సీ,మే 31, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ద్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో అశ్వారావుపేట మాజీ ఎ మ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు తాటి వెంకటేశ్వర్లుకు స్వామివారి జ్ఞాపికను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధార మల్లిఖార్జునరావు, చిన్నంశెట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

*అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలో రేపు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా అశ్వారావుపేట మండల ప్రజల కలను ఎమ్మెల్యే సాకారం చేస్తున్నారని అన్నారు. జూన్ 2వ తేదీన ఉదయం 9గంటలకు రింగ్‌రోడ్ సెంటర్‌లో కొబ్బరి కాయ కొటి సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించడం జరుగుతుందని కావున ఈ ఒక్క కార్యక్రమానికి అశ్వారావుపేట మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అన్ని పార్టీల నాయకులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పామాయిల్ రైతు సదస్సును విజయవంతం చేయండి



*అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో జూన్ 13న నిర్వహించనున్న పామాయిల్ రైతుల రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని ఎఐకెఎంఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య పిలుపు నిచ్చారు. బుధవారం స్థానికంగా జరిగిన సంఘ సమావేశంకు హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటితంగా ఉన్న పామాయిల్ సాగుదారులను సంఘటిత పరచి వారు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం, నిర్దిష్ట గెలల ధర సాధించే దిశగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ప్రైవేట్ కంపెనీల పరిశ్రమల ఏర్పాటుతో ఆయిల్‌ఫెడ్ ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉన్నందున ఆయిల్‌ఫెడ్ జోన్‌లో ప్రైవేట్ కంపెనీల, పరిశ్రమలను నిరోధించడానికి ప్రతీ రైతు నడు బిగించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘ రాష్ట్ర కమిటి సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు

*అశ్వారావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మండల వ్యాప్తంగా నిర్వహించేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకూ 20 రోజుల పాటు పండుగ వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై యంత్రాంగం సమాయత్తం కాబడింది.

## నేడు పాత లింగాలలో ఎల్‌డిఎం సమావేశం

*కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లీడర్ షిప్ డెవలప్‌మెంట్ మిషన్ (ఎల్‌డిఎం) సంబంధించి ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో గురువారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సమావేశంలో యోజకవర్గ ఎల్‌డిఎం కో ఆర్డినేటర్‌గా నియమితులైన చకిలం రాజేశ్వరరావుతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఓబీసీ డిపార్ట్‌మెంట్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఎన్‌ఎస్‌యుఐ, కిసాన్ సెల్, సేవాదల్ తదితర జిల్లా అధ్యక్షులు, బాధ్యులు పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆహ్వానిత కాంగ్రెస్ నాయకులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూసుకోవాలి

*నల్లగొండ టౌన్, మే 31 ప్రభాతవార్త*

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగబోయే త రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రతి జంక్షన్‌లో విద్యుత్ లైట్లతో అలంకరరించాలని ఆదేశించారు. ప్రతి రహదారి, ప్రతి ఆఫీస్‌ల దగ్గర పారిశుద్య పనులు చేపట్టాలన్నారు.

## ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన



*నల్లగొండ టౌన్, మే 31 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట, కుమారస్వామి ప్రతిష్ట, గణపతి విగ్రహ ప్రతిష్ట, జంట నాగులు ప్రతిష్ట, ధ్వజస్తంభం, ప్రతిష్ట కార్యక్రమాలు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్మశ్రీ ఉమామహేశ్వర వేద పండితుల చేతుల మీదుగా వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రతిష్ట నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రూ. 50 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మళ్ల మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడిగిన వెంటనే స్పందించి హనుమాన్ దేవాలయానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.

# యువత భవితే కాంగ్రెస్ ఎజెండా: పువ్వాళ్ల

<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 31</u>

తెలంగాణ రాష్ట్రంలో యువత భవితే ప్రధాన ఎజెండాగా కా ంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని జిల్లా కాం గ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు. కారేపల్లిలో మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన బుదవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవులు పొందిన కొందరు పార్టీలు మారారని ఆరోపించారు. పార్టీ ఉన్నతే లక్ష్యంగా మేము పనిచేస్తున్నామని పదవులు ప్రదానం కాదని, పనితనమే ముఖ్యమన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న బిఆర్ఎస్‌కు ప్రజలు చరమగీతం పాడే రోజు దగ్గరైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ప్రధానపాత్ర వహించిన కాంగ్రెస్ 9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందారని అన్నారు ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు , కల్పిస్తామని ప్రగల్బాలు పలికిన బిఆర్ఎస్ పార్టీ పేపరు లీకేజిలు, భారీ కుంబకోణాలతో ప్రజలను మోసం చేసారని ఆరోపించారు. సిఎల్పి నేత భట్టి విక్రమార్క పాదయా త్ర కొనసాగుతుందని ఖమ్మంలో జరిగే ముగింపు సభకు భారీ సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో



కమిటిలను బలోపేతం చేయడంతో పాటు యువకులను చురుగ్గా పాల్గొనేవారిని గుర్తించి అవకాశాలు ఇస్తామని అన్నారు. ఎల్ అండ కమిటిలను ఏర్పాటుచేసి ప్రతి మండలంలో యూత్ టీంల ద్వారా పార్టీ కార్యకలాపాలను విస్రృత పరుస్తున్నామన్నారు. పోరాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తమ పిల్లలకు ఉద్యోగాలు లబించి బతుకులు బాగుపడతాయని బావించిన తల్లిదండ్రులకు సిఎం కెసిఆర్ వైఖరితో నిరాశే ఏర్పడిందన్నారు. నిదులు నియామకాల కోసం ఉద్యమబాట పట్టిన యువత నేడు ఉపాధి లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేసారు పరీక్షా పత్రాల లీకులతో లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాబోతుందని నిరుద్యోగులకు రూ. 4వేల భృతి చెల్లిస్తుందని గుర్తు చేసారు. ప్రత్యేకచట్టంతో టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేసి యుపిఎస్‌సి తరహాలో పునరుద్దరణ చేస్తామన్నారు. వైరా నియోజకవర్గ నాయకులు పిసిసి సబ్యులు బానోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ పోడు భూముల సాగు రైతులు ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు కల్పించాలని డిమాండ్‌చేసారు. చీమలపాడు గ్యాస్ పేలిన ఘటన జరిగిన రోజున జిల్లా పార్టీ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వ ద్ద చేసిన ధర్నా ఫలితంగానే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్దిక సాయం అందజేసిందన్నారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బాధిత కుటుంబాలకు 3 ఎకరాల భూమి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిలా ఎల్‌డిఎం కొర్డినేటర్ మద్దినేని రమేష్, వైరా నియోజకవర్గ యూత్‌అధ్యక్షులు అశోక్, వైరా యూత్ కా ంగ్రెస్ ఉపాధ్యక్షులు దారావత్ వినోద్, మండల పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు మేదర వీరప్రతాప టోనీ, సొసైటీ డైరక్టర హీరాలాల , కారేపల్లి టౌన్ అధ్యక్షులు పోలగానిశ్రీను, ఎస్‌టి సెల్ అధ్యక్షులు వాంకుడోగు గోపాల్, బోళ్ల రమేష్, నాయకులు సురేందర్ మణియార్, పాటి నర్సయ్య, చట్టు వీరభద్రం, ఓం ప్రకాష్,యూత్ కోఆర్డినేటర్ షేక్ అక్తర్, హర్షానాయక్, సేతారాం, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారులను ఆశీర్వదించిన మదన్‌లాల్



<u>వైరా, మే31,ప్రభాతవార్త:</u>

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో కిషన్ ప్రసాద్, కృష్ణవేణి దంపతులు కుమార్తెలు శాంతిప్రియ, శ్రీవర్షిణిల ఓణీల కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా 11వ కౌన్సిలర్ దారెల్లి పవిత్రకుమారి, మీరా దంపతులు అంబేద్కర్ చిత్రపటానికి మదన్‌లాల్ చేతుల మీదుగా చిన్నారులకు అందించారు. ఆశీర్వదించిన వారిలో దొంతెబోయిన వెంకటేశ్వర్లు, గొల్లపూడి హరినాథ్‌బాబు, కొల్లి నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కిలారి కిరణ్‌కుమార్, చల్లా నర్సింహారావు, నల్లమోతులక్ష్మీనారాయణ, సాదం సాయి తదితరులు ఉన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను కొనసాగించాలి

<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 31</u>

సింగరేణి మండలంలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా కొనసాగించాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో బుధవారం ఎంపిపి మాలోతు శకుంతల అధ్యక్షతన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో మాట్లాడుతూ 3న రైతుదినోత్సవం సందర్భంగా రైతు వేదికలను సుందరంగా తీర్చిదిద్ది ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. అదేవిధంగా ప్రతి శాఖ నిర్వహించే దశాబ్ది ఉత్సవాల లోగో బ్యానర్లను ఏర్పాటుచేయడంతోపాటు సంక్షేమ పథకాల్లో బాగంగా కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఆసరా లబ్దిదారులకు ప్రబుత్వం అందజేస్తున్న పథకాలను వివరించాలన్నారు. ప్రధానంగా 8న చెరువుల పండుగ సందర్భంగా చెరువు కట్టలపై కొలువుతీరిన కట్టమైసమ్మలకు ఆచారాలకు అనుగుణంగా ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో పండుగ వాతావరణం ఉండేలా తోరణాలు కట్టడం,ముగ్గులు వేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా ఆయా పంచాయతీలలో నిర్మాణం పూర్తి చేసుకున్న వైకుంతదామం, పల్లె ప్రకృతివనం, డంపింగ్‌యార్డులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. రోజు వారి కార్యక్రమాలకు సంబందించి సమీక్ష ఉంటుందని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు సమన్వయంతో దశాబ్ది ఉత్సవాలను దిగ్విజయం చేయాలని కోరారు. ఎంపిపి శకుంతల



మాట్లాడుతూ 9 ఏళ్ల క్రితం పంచాయతీల అబివృద్ధి నేడు ప్రబుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని చూపిస్తూ ప్రదర్శన ఫోటోలు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతకంగా నిర్వహిస్తున్న 21 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో చెరుకుమళ్ల శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి ఉమామహేశ్వరరెడ్డి, ఆర్ అండ్ బి ఎఇ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా ఉంటాం: డాక్టర్ కాపా

<u>వైరా, మే31,ప్రభాతవార్త:</u>



నిరుపేదలకు, అనాధలకు అన్నివేళలా అండగా ఉంటామని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో బుధవారం మురళీకృష్ణ హాస్పిటల్ నందు లయన్ డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద అయిన ఈర్ల దుర్గారావుకు వైద్యఖర్చుల నిమిత్తం ధాతల నుండి సేకరించిన రూ.7వేలను మురళీకృష్ణ అందించారు. ఉచిత అల్పాహారం 86వ రోజున హాస్పిటల్ నందు 200 మందికి డాక్టర్ సత్యనారాయణరెడినడ సహాయంతో మజ్జిగ ప్యాకెట్లను పేషెంట్స్‌కు అందించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయూతనందించడంలో వైరాలోని లయన్స్‌క్లబ్, గ్రేట్ విజన్ క్లబ్ అన్నివేళలా అందుబాటులో ఉంటాయని , 2022-23 సంవత్సర కాలంలో రెండు క్లబ్‌లు మంచి సేవా కార్యక్రమాలు అందించి జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో ఉంచిన క్లబ్ అధ్యక్ష, కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిల్లా మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, చెరుకూరి శ్రీనివాసరావు, లగడపాటి బోస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధు జన్మదిన వేడుకలు

<u>కారేపల్లి, ప్రభాతవార్త, మే 31</u>

కారేపల్లిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుదవారం మండల బిఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూధన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నేతలు ఎంఎల్‌సి మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాదించే దిశలో చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, ఎంపిటిసిలు భూక్యా సోనీ, జామ్లా, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, శంకర్, కురసం సత్యనారాయణ, బానోతు సంద్యారాందాస్, గుగులోతు పద్మా మంగ్యానాయక్, సంత చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్,నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, అడపా



పుల్లారావు, చెరుకూరి వెంకటయ్య, సాయిన్ని తిరుపతయ్య,గుడిపూడి నర్సయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు,షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, ఎర్రబెల్లి రఘు, కొనకండ్ల శ్రీకాంత , చెవుల చందు, జూపెల్లి రాము, షంషుద్దీన్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

## కంటి వెలుగును ఉపయోగించుకోవాలి

<u>వైరా, మే31,ప్రభాతవార్త:</u>

వైరా మండలంలోని పుణ్యపురం గ్రామ సర్పంచ్‌కు శుక్రవారం నుండి గ్రామంలో రెండో విడత కంటి వెలుగును ప్రారంభిస్తామని ఆహ్వాన పత్రం బుధవారం అందజేశారు. శుక్రవారం నుండి ఐదు రోజులపాటుగా కెసిఆర్ నిర్వహిస్తున్న కంటి వెలుగు సేవలు అందిస్తామని ఆప్తాలమిస్ట్ వుండ్రు శ్యామ్‌బాబు తెలిపారు. ప్రతిఒక్కరూ వైద్యసేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సత్యవతి, పంచాయతీ సెక్రటరీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాతా జన్మదిన వేడుకలు

<u>వైరా, మే31,ప్రభాతవార్త:</u>

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలు వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కౌన్సిలర్లు కర్నాటి నందిని, మరికంటి దేడికుమారి, వైరా పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, వైరా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మరికంటి శివ,



ఏదునూరు శ్రీను, కర్నాటి హనుమంతరావు, కౌన్సిలర్లు ఇమ్మడి రామారావు, డాక్టర్ డి.కోటయ్య, దారెల్లి పవిత్ర, డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, ఏనుగంటి కృష్ణ, షేక్ బీబా, తాటిపల్లి సుధీర్, కోటేశ్వరరావు, సింగవరపు నరేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

<u>వైరా, మే31,ప్రభాతవార్త:</u>

తాటిపూడి గ్రామంలో ఉపాధ్యాయులు వరప్రసాద్ విద్యార్థులను తమ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ డోర్ టు డోర్ ప్రచారం చేశారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో చక్కని మార్కులతో సీట్లు వచ్చాయని, పాఠశాలలోనే కోచింగ్ ఇస్తామని తల్లిదండ్రులకు తెలిపారు. తమ పాఠశాలలోని ఉపాధ్యాయులందరూ కష్టపడే మనస్తత్వం ఉన్నవారని తెలిపారు. వరప్రసాద్ సతీమణి కూడా ప్రచారంలో పాల్గొని విద్యను పిల్లలకు అందిస్తారో తెలిపి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు.

# మూగ జీవాలకు ఎమ్మెల్యే సండ్ర పశు గ్రాసం వితరణ

- సత్తుపల్లి నుండి 150 ట్రాక్టర్ల పశుగ్రాసం గో శాలలకు తరలింపు -గోవులకు పూజలు చేసి పశుగ్రాసం అందించిన ఎమ్మెల్యే, ఎంపీలు

సత్తుపల్లి, మే 31, ప్రభాతవార్త: ప్రజలకు సేవా చేస్తూ వస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రతి ఇంటి గోమాతగా భావించి మూగజీవాలైన గోవులకు పశు గ్రాసం అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చి పెద్ద ఎత్తున పశు గ్రాసాన్ని అందించి పలువురుతో బాలారే ఎమ్మెల్యే సండ్ర అనిపించుకున్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రజల అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో రూ. 1000 కోట్లతో అభివృద్ధి , సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రంలోనే అభివృద్ధిలో రోల్ మోడల్‌గా నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరో అ డుగు ముందుకు వేసి మూగ జీవాలకు సైతం తానున్నానని రైతుల సహకారంతో 150 ట్రాక్టర్ల పశు గ్రాసాన్ని బుధవారం గో శాలలకు తరలించలడంతో పలు వర్గాల ఎమ్మెల్యే సండ్రను అభినందించారు. భారతీయ సంస్కృతిలో గోవులను దేవతగా భావించి పూజిస్తారు. అలాంటి నోరు లేని జీవులకు పశు గ్రాసాన్ని అందించాలనే సంకల్పంతో నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, పెనబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లోని గ్రామాలలోని పెద్ద పెద్ద రైతుల సహకారంతో పశు గ్రాసాన్ని సమీకరించి ఖమ్మం సమీపంలోని 11 గోశాలలకు 150 ట్రాక్టర్ల ట్రక్కుల పశు గ్రాసాన్ని రైతులు బుధవారం తరలించడం జరిగింది. నోరున్న జీవులకు ఏదో ఒక సహకారం అందిస్తున్నాం. అదే నోరు లేని జీవులకు పశు





గ్రాసం అందించి తృప్తి చెందాలనే సంకల్పంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నియోజకవర్గంలోని రైతుల సహకారంతో గత ఐదు సంవత్సరాల నుంచి గోశాలలకు పశు గ్రాసం అందిస్తూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల నుంచే కాక , జిల్లా నలు మూలల నుంచి ప్రజలు మరియు రైతులు ఎమ్మెల్యే సండ్రను అభినందిస్తున్నారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు నియోజకవర్గంలోని రైతులు మండుటెండను సైతం లెక్క చేయకుండా 120 కి. మీటర్ల దూరం ఖమ్మం గోశాలలకు రైతులు 150 ట్రాక్టర్ ట్రక్కుల పశుగ్రాసంను గోశాలలకు తీసుకొచ్చారు. ఖమ్మం సమీపంలోని టేకులపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి గోశాల వద్ద రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆయన సతీమణి మహా లక్ష్మీ, ఖమ్మం జాయింట్ కలెక్టర్ మధుసుధన్‌లు గోవులకు ప్రత్యేక పూజలు చేసి పశు గ్రాసాన్ని వితరణ చేయడం జరిగింది. రైతులు జీవితాలతో ముడి పడి ఉన్న గో సంపదను రక్షించాలనే సంకల్పంతో ఈ బృహోత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పేర్కొన్నారు. గోదావరి వరదల కారణంగా భద్రాచలం ఏరియాలో సర్వస్వం కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా సహాయం అందించారని, ఆ నాడు నోరు లేని మూగ జీవాలకు పశు గ్రాసం కొరత ఏర్పడితే గోవులకు పశు గ్రాసం అందించాలనే తపనతో ఆనాడు పిలుపునిస్తే పశు గ్రాసం దొరకని సమయంలో 100 సంఖ్యలో రైతులు ముందుకు వచ్చి భద్రాచలానికి పశు గ్రాసాన్ని తరలించి మూగజీవాలను ఆదుకోవడం జరిగింది. ఇదే కాక ప్రపంచాన్ని గడ గడలాడించిన కరోనా నేపథ్యంలో మూగ జీవాలకు పశు గ్రాసం అందించి నాడు అన్ని వర్గాల ప్రజలచే శభాష్ సండ్ర అన్న అనిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఎస్. హరికృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఎస్ఎస్. పాలెం రైతు సమన్వయ కమిటి అ ధ్యక్షులు తుమ్మూరు దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ కాలినేని వెంకటేశ్వరరావు ప్రముఖులు పాల్గొన్నారు.




## ఆక్రమణ, సక్రమణ క్రమబద్ధీకరణకు ముగిసిన తేది

కల్లూరు, మే 31, ప్రభాతవార్త: ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్దీకరణకు మే నెల 31వ తేదీతో గడువు ముగిసినట్లు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఏన్కూరు, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి మండలాలకు చెందిన అర్హులు 58లో 3850 మంది దరఖాస్తు చేసుకున్నారు. 59లో 820 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా 125 గజాలలోపు ఆక్రమించిన విస్తీర్ణానికి జీవో నెంబర్ 58 క్రింద ఉచితంగా అంతకు మించిన విస్తీర్ణానికి జీవో నెంబర్ 59 క్రింద క్రమబద్ధీకరణకు చేయనున్నట్లు ఆర్డిఓ తెలిపారు. త్వరలో ఇంటింటి సర్వే చేసి దరఖాస్తులను పరిశీలించి, అర్హులందరికి ఇండ్ల పట్టాలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు కాంగ్రెస్‌కే సాధ్యం

### జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్



కల్లూరు, మే 31, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ తగ్గలేదని, పేద ప్రజలకు పరిపూర్ణంగా సంక్షేమ పథకాలు అమలుచేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం కల్లూరులో కాంగ్రెస్ నాయకులు దారా రంగ గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను అకస్మాత్తుగా పార్టీలోకి జాయిన్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకు లను కలుసుకుంటున్నానన్నారు. అందరితో సమన్వయంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, తోటకూర శేషగిరిరావు, దారా రంగా, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు, భూక్యా శివకుమార్ నాయక్, లక్కిరెడ్డి గోపిరెడ్డి, తేళ్ళూరి లాలయ్య, కాటిని చిన్న కేశవ, వేముల కిరణ్, ఎనుముల రాము, ఆళ్లకుంట నరసింహారావు, షేక్ బాజి, చలమాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగికి ఘన సన్మానం

సత్తుపల్లి, మే 31, ప్రభాతవార్త: సత్తుపల్లి మండల ప రిధిలోని కిష్టారం ఓసీ నందు అడిషనల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. వెంకటేశ్వర్లు బుధవారం పదవీ విరమణ పొందారు. బుధవారం తోటి ఉద్యోగులు అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కె.వెంకటేశ్వర్లు దంపతులను కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎం.వి.నర్సింహారావు, ఇంచార్జి మేనేజర్ విక్రమ్ బాబు, ప్రాజెక్టు ఇంజనీర్లు రమణరావులు ఘ నంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ సింగరేణిలో మంచి ఉత్తమ అధికారిగా విధులు నిర్వహించి ఉన్నతాధికా రులు, కార్మికులచే మంచి ఉద్యోగిగా విధులు నిర్వహించి పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషం గా జీవించాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో టిబిజికెఎస్ ఫిట్ సెక్రటరీ గద్దె మురళీ కృష్ణ, జాయింట్ సెక్రటరీ రమేష్ బాబు, సంక్షేమ అధికారి విజయ్ సందీప్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



# 18 ఏళ్లు పై బడిన బాలికలందరికీ ఎలక్ట్రిక్ స్కూటర్లు

### మాజీ మంత్రి, టీపీసిసి ఉపాధ్యక్షులు సంభాని

పెనుబల్లి రూరల్, మే 31, ప్రభాతవార్త: సత్తుపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా బుధవారం పెనుబల్లి మండలంలోని పాత కారాయిగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజాబు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, సంభాని చంద్ర శేఖర్ ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమానికి కారాయిగూడెం గ్రామప్రజలు బ్రహ్మరథం పట్టి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండాను టీపీసీసీ ఉపాధ్యక్షులు, సంభాని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కేంద్ర రాష్ట్ర వైఫల్యాలను ఎండగడుతూ రూపొందించిన చార్జ్ షీట్‌ను ప్రజలకు అందజేస్తూ అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే దళితులకు 3 ఎకరాల భూమి,అర్హులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటికో ఉద్యోగం తదితర హామీలు ఇచ్చిన సీఎం కేసీఆర్ వాటిని గాలికి వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ రూ. 500, ఒకే సారి రూ. 2 లక్షలు రైతు రుణ మాఫీ, వైద్యం కోసం కుటుంబానికి సంవత్సరానికి రూ. 5 లక్షలు ఇస్తుందని, ఏడాది కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని, అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, 18 ఏళ్లు పై బడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్‌నాయుడు, వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసార చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వడ్లమూడి కృష్ణయ్య, నున్నా సురేష్, గంపా సోమయ్య, పాలెం బాబయ్య, వంకాయలపాటి మురళీ, కాంతారావు, మారేశ్వరరావు, గద్దె శ్రీను కర్రి సత్యనారాయణ, చిలుకబత్తుల చెన్నారావు, వెలగపూడి వసంతరావు, జిల్లెళ్ల నర్సింహారావు, బెల్లంకొండ సీతారాములు, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, శ్రీరంగనిలయం రవి, దేవేంద్రబాబు, మామిళ్ల వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లాడలో ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవ అవగాహనా ర్యాలీ



తల్లాడ, మే 31, ప్రభాతవార్త: మండల కేంద్రమైన తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారులు డాక్టర్ ఐ. రత్న మనోహర్, డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తుల వాడకం వలన మనిషి శరీరంలోని అనేక అవయవాలు దెబ్బతింటాయన్నారు. పొగాకు త్రాగినవారి కంటే ప్రక్కన ఉండే వారికి ఎక్కువగా ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, రాజేశ్వరి, వసంత, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు త్రివేణి, కుమారి, రాజశ్రీ, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి సొసైటీలో పచ్చి రొట్ట విత్తనాల పంపిణి

తల్లాడ, మే 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుర్నవల్లి సొసైటిలో సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం సబ్సిడిపై అందించే పచ్చి రొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగేశ్వరరావు, రైతులు అన్నెం కోటారెడ్డి, అయిలూరి శివారెడ్డి, సెక్రటరి ఒగ్గు నరసింహారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్‌సింగ్‌కు ఘనస్వాగతం పలికేందుకు తరలిరండి

*నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:*

జూన్ 1వ తేదీ ఉదయం 10గంటలకు బిజేపి జాతీయ నాయకుడు, జమ్ము,కాశ్మీర్ మాజీ ఉపముఖ్యమంత్రి నిర్మల్‌సింగ్ ఖమ్మం వస్తున్న సందర్భంగా జిల్లా సరిహద్దులలోని పైనంపల్లి గ్రామం వద్ద ఘనస్వాగతం పలికేందురు బిజేపి శ్రేణులు భారీగా తరలి రావాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు స్దానిక విలేకరులతో నున్నా రవికుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం నవవసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో మహజన సంపర్క అభియాన్ కార్యక్రమాన్ని బిజేపి జాతీయ పార్టీ మే30




నుంచి జూన్ 30వ తేదీ వరకు నేరుగా ప్రజలను కలిసే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. అందులో భాగంగానే అమృత్‌తీర్ధ అనే కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ప్రాజెక్ట్‌లను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటనా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిదేళ్ళ పాలనలో నవభారత నిర్మిణం, సమర్ధవంతమైన పాలనను అందించిన గొప్ప నాయకుడని ఆయన చెప్పారు. సేవ, స్వచ్ఛ పరిపాలనతో పేద ప్రజల సంక్షేమానికి భరోసా ఇస్తూ ప్రపంచ దేశాలలో అగ్రస్దానం వైపుకు దూసుకుపోతున్న భారతదేశం మోడి నాయకత్వంలో సాధించిన విజయంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, మండల ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు మహేష్, వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ విత్తనాలను అందించి ఆదుకోవాలి

*కామేపల్లి, మే 31 ప్రభాతవార్త :*

సహాకార సొసైటీల ద్వారా రైతులందరికీ అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలతో పాటు, పంటల సాగుకు సంబంధించిన విత్తనాలను, ఎరువులను సబ్సిడీపై అందించి ఆదుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సొసైటీ డైరెక్టర్ భట్టు నానునాయక్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండలం గరిడేపల్లిలో బుధవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.సొసైటీల ద్వారా సకాలంలో రైతులకు పంట రుణాలు అందించాలని, ప్రభుత్వం బ్యాంకు రుణాలను మాఫీ చేయాలని కోరారు.ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్దానాలను అమలు చేసి చిత్తశుద్దిని చాటుకోవాలని కోరారు.లేని ఎడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.రైతులకు విత్తనాలు, పంట రుణాలను అందించడంలో సర్కార్ వైపల్యం



చెందుతుందని ఆరోపించారు.ఏకకాలంలో పంట రుణాలను మాఫీ చేయడంలో కూడా విఫలమైందని విమర్శించారు.సొసైటీ పాలకవర్గాలు, అధికారులు, సిబ్బంది రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.ఈ సమావేశంలో బట్టు లక్ష్మణ్, గోపి,మత్రునాయక్, రాములు, నందా,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం

### -ప్రజా సంక్షేమానికే తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట -పోచంపల్లి ఆత్మీయసమ్మేళనంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*

ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం భూధాన్‌పోచంపల్లి మున్సిపాలిటీలో బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో పోచంపల్లి మున్సిపాలిటీ 13 వార్డుల కార్యకర్తలు మెహర్‌నగర్‌లో జలాల్పురం, భీమనపల్లి, అంతమ్మగూడెం, దోతిగూడెం, జిబ్లక్ పెల్లి,దంతూరు, కనుముక్కల, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, శివారెడ్డిగూడెం గ్రామాల కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యాదాద్రి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్రంలో వయో వృద్ధులకు రూ.2వేల పెన్షన్ ఇస్తున్న



పెద్దకొడుకుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్ అని అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రంలో అవలంబిస్తున్న సంక్షేమ పథకాలు, మిషన్ భగీరథ చెరువుల సుందరీకరణ అక్కడితో ఆగకుండా కంటి వెలుగు ఒక గొప్ప కార్యక్రమాన్ని తీసుకొచ్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. యాదాద్రి నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మరొకసారి టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పేద ప్రజల కోసం రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని చేనేత కార్మికుల కోసం చేనేత భీమా కూడా తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టే కలిసి పనిచేస్తే నియోజకవర్గంలో గెలుపు మనదే అవుతుందని పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లబిస్తుందన్నారు. ప్రజాసంక్షేమ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమవుతుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా: ఎమ్మెల్యే పైళ్ల

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ మండలాన్ని అన్ని అంగులాలతో ప్రతి గ్రామంలో అన్ని మౌళిక వసతులు కల్పించి అభివృద్ధి పరుస్థానని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దాసిరెడ్డిగూడెంలో ఎస్సీ కమ్యూనిటి హాల్, గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని నాతాళ్లగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. గ్రామంలో 40 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాల ప్రహరీగోడ నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ప్రజల అవసరాని తీర్చుతానాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జెడ్పిటిసి నాకిటి పద్మ అనతరెడ్డి, సర్పంచ్‌లు కొమిరెల్లి సరిత సంజీవరెడ్డి, ఉలిపే మల్లేశం, ఎంపీటీసీలు మల్లేశం, మోడె నర్సింహ, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి పాల్గొన్నారు.

## సంగెంలో బొడ్రాయి, మారమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని సంగెం గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించిన నాభిశిల (బొడ్రాయి), మారమతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని బుధవారం వాస్తు, జ్యోతిష్యనిపుణులు, పురోహితులు ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ ఆకోజు రాము ఆధ్వర్యంలో గ్రామ పాలకుల, భక్తులు, బంధుమిత్రుల గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామ మహిళలు ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల అలంకరణతో నెత్తిన బోనమెత్తుకుని గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా డప్పు చప్పుళ్ళతో శివశక్తులు పూనకాలతో, యువకుల నృత్యాలతో ఉల్లాసంగా, ఉత్సహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతరలో సర్పంచ్ కీసరి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ చాతరాజు ఉమాబాలనర్సింహా, పీఏసీఎస్ చైర్మన్ సూరకంటి వెంకట్‌రెడ్డి, వరికుప్పల మల్లేశం, ఉపసర్పంచ్ చింతాకుల వినోద్ నాగరాజు, ఉండాడి సత్యనారాయణ, బీనమోని ముసిలయ్య, వెల్దుర్తి గిరిధరాచారి, దుబ్బ జయమ్మ, కొమిరి వెంకటేశం, మాజీ సర్పంచ్‌లు గర్భాసు బాలయ్య, తాడూరి యాదగిరి, గర్ధాసు మణెమ్మ, గర్ధాసు కమలమ్మ, కాసుల కృష్ణ, జక్కుల వెంకటేశం, బీమగోని సురేష్, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు, బంధువులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కందాళ



*నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:*

చెరువుమాధారం గ్రామానికి చెందిన పగిడిపత్తి శ్రీనివాసరావు కుమార్తె సరిత వివాహ వేడుకలకు బుధవారం హజరైన పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి నూతన వధువును ఆశీర్వదించారు. అలాగే, నెలకుర్తి చిన్న మల్లారెడ్డి కుమారుడు అరుణ్‌రెడ్డి వివాహ వేడుకలకు ఆయన హజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్దానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, తిరుమలరెడ్డి, తుమ్మ ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తులను కాపాడాల్సిందే

*నల్లగొండ టౌన్, మే 31 ప్రభాతవార్త*




పట్టణంలోని ప్రకాశం బజారులో గల మున్సిపల్ ఆస్తులను కాపాడాల్సిందేనని అధికార పార్టీ, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులందరూ తమ గళం వినిపించారు. ప్రకాశం బజారులో మున్సిపల్ మడిగల్లో వ్యాపారం చేసుకునే వారందరి బ్యాంకు లావాదేవీలు కోట్లలో ఉండి ఆదాయ పన్నులు చెల్లిస్తున్నప్పుడు వారు ఎలా చిరు వ్యాపారులు అవుతారని ప్రశ్నించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రకాశం బజారులోని మడగల కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ మడగలను వేలం ద్వారా కేటాయిస్తామని గతంలో ఒక్కో వ్యాపారి దగ్గర రూ. 18 వేలు చొప్పున తీసుకున్నారన్నారు. ప్రకాశం బజారులో బహిరంగ మార్కెట్‌లో గజం ధర రూ. 2 లక్షలకు పైగా ఉన్నపుడు కేవలం రూ. 3 వేల నుండి 30 వేల మధ్యనే ధర నిర్ణయించడం ఎంత వరకు సమంజసమన్నారు. మున్సిపల్ మడగల్లో వ్యాపారం చేసుకునే వ్యాపారుల ఆధార్ కార్డు, బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తే ఎవరు చిరు వ్యాపారులో, బడా వ్యాపారులో స్పష్టంగా తెలిసిపోతుందన్నారు. వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ మాట్లాడుతూ ఈఈఎస్ఎల్ సంస్థ నిర్వాహకులు కొంత మంది ప్రస్లెట్ వెంచర్‌లలలో కూడా మున్సిపాలిటీ ఎల్ఇడి లైట్లను అమర్చారని, వీటిపై ఉన్నత స్థాయిలో విచారణ చేసి అన్ని రికవరీ చేయడంతో పాటు సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో నల్లగొండ పట్టణ ం మరో జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. జూన్ 2 నుండి 22 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15న పట్టణంలో జరగాల్సిన మంత్రి కెటిఆర్ పర్యటన అనివార్య కారణాలతో వాయిదా పడిందని, జూలై మొదటి వారంలో నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి, అసిస్టెంట్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ కలీం, ఈఈ రాములు, డీఈ వెంకన్న, అశోక్, ఎసిపి నాగిరెడ్డి, ఆర్ఐ తాజా ఆరీషోద్దీన్, మేనేజర్ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖబడ్దార్... పొంగులేటి, కోరం..

- దమ్ముంటే జెడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చెయ్...
- పూటకో పార్టీ మార్చే నాయకులు మీరే
- వాపును చూసి బలం అనుకుంటే సరికాదు
- బీఆర్ఎస్ పార్టీని తాకే శక్తి పొంగులేటి వర్గీయులకు లేదు
- పొంగులేటి ధన రాజకీయాలు కొత్తగూడెలో నడవవు
- నమ్మిన వారిని నట్టేట ముంచే బుద్ధి పొంగులేటిదే
- వచ్చే ఎన్నికల్లో మీకు రాజకీయ సమాధి తప్పదు
- బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్, రాంబాబు
- జెడ్పీకార్యాలయం ఎదుట దిష్టిబొమ్మ దగ్ధం







**కొత్తగూడెం, మే 31 – ప్రభాతవార్త:**
నీఛ రాజకీయాలు చేస్తూ... తిన్నింటి వాసాలు లెక్కపెట్టే మీరు అసత్య ఆరోపణలు చేయడం సరికాదు... ఏ పార్టీలో ఉండి ఇంత పేరు, పలకుబడి సంపాదించుకున్నావో... ఇప్పుడు అదే పార్టీపై బురద జల్లడం సరికాదు... కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీలో ఉండి రాజకీయ పదవులు అనుభవించి మరలా అదే పార్టీని దూషించడం తల్లిపాలు తాగి రొమ్మును తన్నడమే అవుతుందని బీఆర్ఎస్ నాయకులు బీమా శ్రీధర్ అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కించపరిచేలా మాట్లాడటం, ప్రెస్‌మీట్‌లో అసత్య ఆరోపనలు చేయడం, అభాండాలు వేయడాన్ని నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్, పోస్టాఫీస్ సెంటర్ మీదుగా జెడ్పీ కార్యాలయ ం వరకు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పొంగులేటి డౌన్ డౌన్... నినదించారు. జెడ్పీ చైర్మన్ రాజీనామా చేయాలి... అంటూ కొత్తగూడెంలో భారీ ర్యాలీ చేశారు. అజయ్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి... అనంతరం జెడ్పీ కార్యాలయం ఎదుట దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం బీఆర్ఎస్ నేత బీమా శ్రీధర్ మాట్లాడుతూ... జెడ్పీ చైర్మన్ అందరికీ సుపరిచితుడే. అతను మంచి వ్యక్తి. తన స్వలాభం కోసం ఎన్నడూ పనిచేయని వ్యక్తి నాలుగైదు నెలల నుంచి మారిపోయారు. నువ్వే చేస్తే రాజకీయం నీవంతు నువ్వు చేసుకో.. నీ గురించి మాకు తెలుసు. మన జిల్లా మంత్రి అజయ్‌కుమార్‌ను, సీఎం కేసీఆర్‌ను దూషించడం సరికాదని హెచ్చరించారు. పార్టీ నుంచి ఎంత లబ్ది పొందావో తెలుసుకోవాలని, వాళ్ల వీళ్ల చెప్పిన మాటలను స్లిప్పుల్లో రాసుకొని ప్రెస్ ఎదుట చదవడం బాధకలిగిస్తోందని అన్నారు. కింది స్థాయి నుంచి వచ్చిన వ్యక్తి నువ్వు... డబ్బు రాజకీయాలు నీకు సరికాదని, జనంతో కూడిన నాయకుడివి అని జెడ్పీ చైర్మన్‌కు హితవు పలికారు. మంత్రి గారు కొట్టించారని ఖమ్మం, ఇల్లెందులో ప్రెస్‌మీట్‌లోల చెప్పడం తగదని, కోరం కనకన్న నువ్వంటే మాకు గౌరవం ఉందని, కానీ దాన్ని పోగొట్టుకోకు, ఇంకొకసారి అజయ్‌సార్ పేరు తీసినా, ఆయన్ను పేరుకు మచ్చ తెచ్చేలా మాట్లాడినా జిల్లాలో అడుగడుగునా అడ్డుకుంటామని, ఏ ఒక్క కార్యక్రమం కూడా చేయమని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు కొత్తగూడెం విషయం ఆయనకు తెలియదని అన్నారు.

పొంగులేటిని కొత్తగూడెంలో తయారు చేసింది నేను బీమా శ్రీధర్‌ని అని అన్నారు. కొత్తగూడెంలో టీ పోసిన నాధుడే లేడని, నేను, జేవీఎస్ చౌదరి లేకపోతే కొత్తగూడెంలో నువ్వు తిరిగే వాడివి కాదని, ఆ రోజులు ఎలా మర్చిపోవాయని అన్నారు. ఎవరైనా పొంగులేటికి మంచి చేస్తే ఆ లబ్ది పొందిన తర్వాత సాయం చేసిన వారిని వదిలేయడం ఆయన నైజం, ఇదే ఆయన అసలైన గుణం అన్నారు. పొంగులేటి నీ కోసం కష్టపడిన వారిని కాపాడుకో, నీ వెంట ఎవరైతే ఉన్నారో వారిని కాపాడుకో అంతే కానీ పార్టీలో ఉన్న వారిని, సీనియర్ నాయకులను కాదని కొత్తవారిని ప్రోత్సహించడం సరికాదన్నారు. కొత్తగూడెంలో సీనియర్ నేత పాండురంగాచార్యులు నీ కోసం ఎంత కష్టపడ్డారో తెలుసని, అలాంటి వ్యక్తిని పక్కన పెట్టడం ఏంటని ప్రశ్నించారు. నీకు లబ్ది ఉంటే, ఎక్కువ డబ్బులు ఎవరిస్తే వారినే నీ వెంట తిప్పుకుంటావా.. నీ కోసం కష్టపడిన వారి పరిస్థితి ఇంతేనా అని అడిగారు. రాజకీయంగా పాండురంగాచార్యులను తొక్కేశారని, వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ సార్‌తో లబ్ది పొందిన విషయాలు గుర్తు చేసుకోవాలని, ఆయన అండదండలతోనే కాంట్రాక్టులు దక్కించుకొని భారీగానే సంపాదించుకున్నావని, ఆ డబ్బులు ఎక్కడ పెట్టాలో తెలియక ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. డబ్బులతో కొత్తగూడెం ప్రజలను కొనాలనుకోవడం సరికాదని, నీ రాజకీయ జీవితం ఎవరు పెట్టిన బిక్షనో తెలుసుకోవాలన్నారు. అజయ్‌సార్‌ని, బీఆర్ఎస్‌ను వ్యతిరేకించడం సరికాదని, ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారో అలాంటి వారిని అడ్డుకోవడానికే మేమంతా రోడ్డెక్కామని, ఒక జెడ్పీ చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకొని ఇదంతా చేయడం అవసరామ, ప్రజలకు ఏం చేయాలో తెలియదు కానీ ఎంత డబ్బు సంపాదించుకోవాలో ఆయనకు బాగా తెలుసని, ఏజెన్సీ ప్రజలకు న్యాయం చేయకుండా పార్టీలో మారుతున్నది ఎవరో గ్రహించాలన్నారు. పార్టీ మారింది ఎవరో తెలియదా అని.. పొంగులేటి ఇప్పటి వరకు నాలుగు పార్టీలో మారారని, తొమ్మిది సంవత్సరాల్లో నాలుగు పార్టీలు మారి ఏ పార్టీలో కూడా స్థిరంగా లేరని అన్నారు. పార్టీలో మారే వ్యక్తి బీఆర్ఎస్‌లోకి ఎందుకు వెళ్లాడని, తనకు అదికార పార్టీ అండదండలు ఉంటేనే పుష్కలంగా సంపాదించుకోగలనని అనుకొని కేసీఆర్ పంచన చేరారని, ఆయన పెట్టిన బిక్ష వల్లనే ఇప్పుడు డబ్బులు సంపాదించుకొని విర్రవీగుతున్నాడని అన్నారు. ఆయన తీరు చూసిన వారంతా 'బాగా బలిసిన కోడి చికెన్‌షాపు ముందు తొడ కొట్టింది' అన్న సామెతను చెప్పకనే చెప్తున్నారని అన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం తగదని, ప్రజలకు మంచివారు ఎవరో తెలుసునని, కేటీఆర్‌తో ఎంత లబ్దిపొందారో, ఎన్ని వర్కులు తీసుకున్నారో మాకు తెలుసన్నారు. భయపడి ఏదో వారిపైనే అభాండాలు వేయడం సరికాదని, రాబోయే రోజుల్లో పొంగులేటిని, ఆయన మనుషులను కానీ ఎవరు దగ్గరికి రానివ్వరని, వారి రాజకీయాలు వారు చేసుకోవాలి కానీ సీఎంతో పాటు మంత్రిని విమర్శిస్తే బీఆర్ఎస్ పార్టీ తరపున వారందరినీ అడ్డుకుంటామని అన్నారు. బయటి నుంచి వచ్చిన వారికి కొత్తగూడెం ప్రజలు స్వీకరించరు. వారిని ఆశీర్వదించరు. వారికి ఓట్లు కూడా వేయరుని అన్నారు. స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని గడప గడపకు తిరిగి ప్రచారం చేస్తామని అన్నారు.

అనంతరం రావి రాంబాబు, బండి రాజుగౌడ్‌లు మాట్లాడారు. డబ్బుతో ఏదైనా సాధించవచ్చని, అక్రమంగా సంపాదించిన డబ్బును వెదజల్లి ఎన్నికల్లో గెలవచ్చని విర్రవీగుతున్న మాజీ ఎంపీ పొంగులేటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు రాజకీయ సమాధి చేయడం ఖాయమని అన్నారు. జిల్లా ప్రజలు విజ్ఞులు అని, వచ్చే ఎన్నికల్లో వారికి డిపాజిట్ కూడా దక్కదన్నారు. నమ్ముకున్న నాయకులను నట్టేటా ముంచి పార్టీకి ద్రోహం చేసి నీ గొయ్యి నవ్వ తవ్వకుంటున్నాని అన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న మీరు, మీ శుద్దతులను ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. వాపును చూసి బలం అనుకుంటూ ఎగిసిపడుతున్నారని, ఇది చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ఇకపై సీఎంపై, మంత్రిపై, బీఆర్ఎస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మీ సమావేశాలను అడ్డుకుంటామని, రానున్న రోజుల్లో నీ చీకటి బాగోతాలన్నింటినీ ప్రజలకు వివరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలు నిర్వహణలో రైతు దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

**- లోతువాగు రైతువేదికను సందర్శించిన కలెక్టర్ అనుదీప్**

**లక్ష్మీదేవిపల్లి, మే 31 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహణలో భాగంగా జూన్3వ తేదీన శనివారం తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం మండలంలోని లోతువాగు గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని 67 వ్యవసాయ క్లస్టర్లలోని రైతు వేదికల్లో తెలంగాణ రైతు దినోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఏర్పాటు ప్రక్రియను వ్యవయాస, ఉద్యాన శాఖల అధికారులు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అన్ని రైతు వేదికల్లో క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులతో సమావేశం జాతీయ గీతాలపనతో ప్రారంభం కావాలని చెప్పారు. రైతు వేదికలను మామిడి తోరణాలు, పువ్వులు, సిరీస్ బల్బులతో అద్భుతంగా అలంకరించాలని చెప్పారు. రాష్ట్ర వనయవసాయ రంగంలో సాధించిన విజయాలపై ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉచిత కరెంట్, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాల విశిష్టతను తెలియజేసే విధంగా ఫ్లెక్సీలు ఉండాలన్నారు. సభలో రైతుబంధు సమితుల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సహకార సంఘాల చైర్మన్లు, వ్యవసాయ, ఉద్యాన మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు, నాయకులు అందరూ పాల్గొనాలని అన్నారు. రైతు దినోత్సవానికి ఎండ్ల బండ్లు, ట్రాక్టర్లతో కోలాహలంగా పండుగ వాతావరణంలో ఉట్టిపడే విధంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న తదితరులు పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల, ఇల్లందు టౌన్
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్: 8008003364